

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 73 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 4, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# కబ్జా నిర్మాణాల్లో.. కాసుల వాటాలు !



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్








**సర్వేనెంబర్ 308లో 66 ఎకరాల 26 గుంటల్లో ప్రభుత్వ భూమి ఎందుకు మాయమైంది**

## అక్రమ నిర్మాణాల్లో అందరికీ వాటాలు

- సీలింగ్ భూమి సర్వేనెంబర్ 304లో ఎందుకు కలిపారు
- 2008లో సీలింగ్ ప్రభుత్వ భూమికి పట్టాలు ఎలా వచ్చాయి
- చిన్న వడ్డేపల్లి చెరువు 100 ఎకరాల్లో లెక్కలేనాన్ని అక్రమ నిర్మాణాలను కూల్చకుంటే చెరువు అంతరించిపోతాయి
- మున్సిపల్ అధికారుల అక్రమ చేతివాటమే ప్రభుత్వ భూమి కబ్జాలకు మూలాధారం
- హైడ్రా రావాలి అక్రమ నిర్మాణాలు కూల్చాలి : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

అక్రమ భవన నిర్మాణాలకు హద్దులు లేకుండా పోతున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మండిపడ్డారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు కబ్జాలు చేయబడుతున్నాయని వాటి పట్ల ప్రజలు భయాందోళనలకు గురవుతూ కబ్జాల భారి నుండి రక్షణ కరువై ఆందోళనలకు చెందుతున్నారు. ఒకవైపు హైడ్రా లాంటి అద్భుతమైన సంస్థ హైదరాబాద్ ప్రభుత్వ భూములకు రక్షణగా నిలుస్తుండగా వరంగల్లో మాత్రం హైడ్రా ప్రవేశించక పోవడంతో యదేచ్ఛగా కబ్జాలు చేయబడుతూ సునయాసకంగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయన్నారు. వరంగల్ నడిబొడ్డున చరిత్రత్మక ప్రాంతమైన దేశాయిపేట శివారులోని చిన్న వడ్డేపల్లి చెరువును ఆనుకొని అక్రమంగా వెలసిన పెద్దపెద్ద భవనాలకు మున్సిపల్ అధికారులే ప్రత్యక్ష కారణమన్నారు. 2019లో ప్రారంభమైన కబ్జాల నిర్మాణాలు గత రెండు సంవత్సరాల కాలంలోనే అనేక అక్రమ

- మిగతా 2లో..

## ప్రత్యేక అసెంబ్లీలో నేడే ఎస్సీ వర్గీకరణ




"తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 11,2024న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది.రెండు నెలల్లో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించింది."

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమావేశం ప్రారంభమైంది.క్యాబినెట్ సబ్ కమిటీ,ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ మ్మొదలైంది. ఈ సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ,సభ్యుడు మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందించనుంది. ఆగస్టు 1,2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఈ మేరకు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 11,2024న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది.రెండు నెలల్లో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించింది.దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ నేడు ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందించనుంది. మంగళవారం జరిగే క్యాబినెట్ సమావేశంలో మంత్రిమండలి దృష్టికి ఈ రిపోర్టు రానుంది. మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో దీన్ని ఆమోదించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. కాగా, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ "వెయ్యి గొంతులు- లక్ష డప్పులు" కార్యక్రమాన్ని ఫిబ్రవరి 07న చేపట్టనున్నారు.అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలంటూ మందకృష్ణ ఇప్పటికే డిమాండ్ చేశారు.దేశంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే మ్మొట్టమ్మొదటి రాష్ట్రం తెలంగాణనే అంటూ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు కట్టుబడి ఉండాలని కోరారు. మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## కాలేజీ మరుగుదొడ్డిలో విద్యార్థిని ప్రసవం

### బిడ్డను చెత్తకుండీలో పడేసిన విద్యార్థిని



చెన్నై(జై భీమ్ న్యూస్)

చెన్నై-తంజావూరు జిల్లాలోని కుంభకోణం ప్రభుత్వ మహిళా కాలేజీలో గర్భం దాల్చిన 20 ఏళ్ల విద్యార్థిని శుక్రవారం తరగతి గదిలో ఉండగా ప్రసవ నొప్పులు రావడంతో మరుగుదొడ్డికి వెళ్లి ఆడ శిశువును ప్రసవించి,యూట్యూబ్ వీడియో చూసి బొడ్డు కోసి..అనంతరం బిడ్డను కళాశాలలోని చెత్తకుండీలో పడేసి చెత్తతో కప్పేసి,తర్వాత ఏం జరగనట్లు వెళ్లి తరగతి గదిలో కూర్చున్న విద్యార్థిని రక్తస్రావాన్ని గుర్తించిన అధ్యాపకులు తల్లిని,బిడ్డను ఆసుపత్రికి తరలించగా చికిత్స అందించిన డాక్టర్లు.. ఇరువురు క్షేమం.

## జిల్లా అధ్యక్షులను ప్రకటించిన బీజేపీ



హైదరాబాద్(జై భీమ్ న్యూస్) :

బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా 27 జిల్లాలకు నూతన అధ్యక్షులను ప్రకటించింది. రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎండల లక్ష్మీనా రాయణ ఆదేశానుసారం బీజేపీ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వాళ్లకు సోమవారం ఉదయం ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో పాటు వాట్సాఫ్ ద్వారా నియామక పత్రాలను పంపించారు. 11 జిల్లా అధ్యక్షుల ప్రకటనే తర్వాతే :మూడేళ్ల పాటు జిల్లా అధ్యక్షులు పదవిలో కొనసాగనున్నారు. రాష్ట్రం లో 33 జిల్లాలు ఉన్నప్పటికీ బీజేపీ సంస్థాగతంగా 38 జిల్లాలను

- మిగతా 2లో..

## విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకేదీ ప్రామాణికత?

డాక్టర్ బరిగెల శివ జై భీమ్ సంస్థల ఫౌండర్,చైర్మన్

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సంపాదకీయం

## విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకేదీ ప్రామాణికత?

**డాక్టర్ బరిగెల శివ జై భీమ్ సంస్థల ఫౌండర్,చైర్మన్**




**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

ఏ దేశ ఆర్థిక వ్యవస్థకైనా.. అభివృద్ధికైనా పరిశోధనలే కీలకం. అందుకే ప్రతీదేశంలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ శాఖ తప్పనిసరిగా ఉంటుంది. తక్షశిల, నలంద లాంటి విశ్వవిద్యాలయాలతో భారతదేశం ప్రపంచంలోనే పేరుగాంచింది. కాలక్రమేణా దేశంలోని పరిశోధనలకు ప్రామాణికత తగ్గుతున్నది. దీనికి కారణం, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు. అధ్యాపకులు కేవలం ప్రమోషన్ల కోసం, విద్యార్థులైతే పీహెచ్‌డీల సబ్‌మిషన్ కోసమో ఐఎస్ఎస్ఎన్‌లో ప్రచురించు కోవడం వల్ల అసలైన పరిశోధకులకు తీవ్రనష్టం జరుగుతున్నది. ఒకవైపు అవగాహన లేకుండా, మరోవైపు త్వరితగతిన ప్రచురించుకోవాలనే ఉద్దేశంతో నకిలీ రీసెర్చ్ జర్నల్స్(ప్రిడియాట్రీ జర్నల్స్) యాజమాన్యాల మాటలు నమ్మి అందులో తమ విలువైన పరిశోధన పత్రాలను (రీసెర్చ్ పేపర్స్ లేదా రీసెర్చ్ ఆర్టికల్స్‌ను) ప్రచురి స్తున్నారు. దీనివలన వారిశ్రమతో పాటు ఆదాయం కూడా వృథా అవుతున్నది. ఆయా యూనివర్సిటీలకు రావాల్సిన పేరు ప్రఖ్యాతులు కూడా దక్కకుండా పోతున్నాయి. మరోవైపు కొంతమంది తూతూమంత్రంగా పరిశోధనలు చేస్తూ కేవలం ఇంటర్నేషనల్ స్టాండర్డ్ సిరీస్ నెంబర్ (ఐఎస్ఎస్ఎన్) జర్నల్స్‌లో ప్రచురిస్తున్నారు. వీటిని అరికట్టాల్సిన అండర్ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) చూసీచూడనట్టుగా వ్యవహరిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నిజమైన పరిశోధకులు ఎంతో శ్రమించి పరిశోధన చేసి రాస్తున్న తమ పరిశోధన పత్రాలను ఎలాంటి ప్రామాణికత లేని, గుర్తింపులేని ఐఎస్ఎస్ఎన్ జర్నల్స్‌లో ప్రచురిస్తున్నారు. దీనివల్ల ఆ పరిశోధకులకే కాకుండా యూనివర్సిటీలకు చెడ్డపేరు వస్తున్నది. దీనికితోడు దేశానికున్న పేరు ప్రఖ్యాతలు కూడా నిలడటం లేదు. అంతేకాకుండా ఈ పరిశోధనా పత్రాలను ప్రపంచవ్యాప్తంగా ఉండే ఒరిజినల్ పరిశోధకులు తమ రిఫరెన్స్‌గా చూసే అవకాశం లేకుండా పోతున్నది.

అందువల్ల పరిశోధకులు గుర్తుంచుకోవాల్సిన అంశమేమిటంటే ఐఎస్ఎస్ఎన్ నెంబర్‌తో పాటు ఆ రీసెర్చ్ జర్నల్స్ స్కోపస్, యూజీసీ కేర్ లేదా వెబ్‌ఆఫ్ సైన్స్ , పీర్‌రివ్యూ మొదలైన వాటి లిస్టులో ఉన్నాయా లేదా చూసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈ లిస్టులో ఉన్న రీసెర్చ్ జర్నల్స్‌లో మాత్రమే నిజమైన పరిశోధకులు తమ పరిశోధన పత్రాలను ప్రచురించుకోవాలి. అంతేకాదు ఆ జర్నల్స్‌లో పలుమార్లు సమీక్షలు చేసిన తర్వాతనే అలాంటి ఆర్టికల్స్‌ను ప్రచురిస్తున్న పరిస్థితి ఉంది.

సదరు రీసెర్చ్ ఆర్టికల్ ఒరిజినల్ కాదని ఆ కమిటీ పరిశీలించినప్పుడు, అలాంటి నకలీ ఆర్టికల్స్‌కు ప్రచురించే అవకాశం ఉండదు. గనుక అధ్యాపకులైనా, పరిశోధక విద్యార్థులైనా పరిశోధనలు చేస్తున్నప్పుడు, ఆర్టికల్స్ ప్రచురిస్తున్నప్పుడు వాస్తవాల ఆధారంగానే తమ ఆర్టికల్స్‌ను ప్రచురించుకోవాలి.

స్కోపస్, యూజిసి-కేర్, వెబ్ ఆఫ్ సైన్సెస్, పీర్ రివ్యూ మొదలైన వాటి లిస్టులో ఉన్న రీసెర్చ్ ఆర్టికల్‌కు మాత్రమే మార్కులుంటాయి. ప్రపంచ స్థాయిలో విశ్వవిద్యాలయాలతో పాటు వివిధ సంస్థలకు వాటి పరిశోధనా ప్రమాణాల ఆధారంగా ఇచ్చే క్యూఎక్స్ ఇండెక్స్ ర్యాంకులు కానీ జాతీయస్థాయిలో భారత ప్రభుత్వం ఇచ్చే నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకులు కానీ స్కోపస్ లేదా, యుజిసి కేర్, వెబ్ ఆఫ్ సైన్సెస్ లాంటి మొదలైన రీసెర్చ్ జర్నల్‌లో ప్రచురితమైనప్పుడే దక్కుతాయి. వ్యక్తికైనా, వ్యవస్థకైనా, దేశానికైనా, యూనివర్సిటీ కైనా, ఇలాంటి ఉన్నతమైన ప్రమాణాలతో అందిస్తున్న ర్యాంకులే కీలకం.

ఈ ర్యాంకుల ఆధారంగానే ప్రపంచ స్థాయిలోగానీ, జాతీయస్థాయిలోగానీ, వివిధ ప్రభుత్వాలు సంస్థలు పరిశోధనలు చేయడానికి ఉదారంగా నిధులను ఆయా వ్యక్తిగత పరిశోధకులకు లేదా సంస్థలకు లేదా యూనివర్సిటీలకు అందిస్తాయి. దీంతో భారత దేశ పరిశోధన ప్రస్థానం మరింత ముందుకు సాగుతూ మనదేశ యూనివర్సిటీలకు, వివిధ సంస్థలకు మంచిర్యాంకులు, మంచి పేరు రావడానికి అవకాశం ఉంటుంది.

పరిశోధనలతోనే ఏదైనా కనుగొనడం, పరిశోధన నుండి ప్రగతి, పరిశోధనలతోనే సామాజిక మార్పు, ప్రభుత్వాలు పాలసీలు చేయడానికి పరిశోధన ఫలాలే. అందువల్ల నిజమైన పరిశోధనలు చేస్తున్న వారిని ప్రోత్సహించడానికి ఆర్టికల్ పబ్లికేషన్ చార్జెస్ (ఏపిసి)సహకారం ఉండాలి. స్కోపస్, యుజిసి కేర్, వెబ్ ఆఫ్ సైన్సెస్, పీర్ రివ్యూ లాంటి మొదలైన రీసర్చ్ జర్నల్స్‌లో అధ్యాపకులు లేదా రీసెర్చ్ స్కాలర్స్ లేదా పరి శోధకులు తమ పరిశోధన పత్రాలను ప్రచురించుకోవాలనుకున్నప్పుడు ఆయా రీసెర్చ్ జర్నల్స్ ఆర్టికల్ పబ్లికేషన్ ఛార్జెస్ అడుగుతున్నారు.

స్కోపస్ లాంటి జర్నల్స్‌లో తమ రీసెర్చ్ ఆర్టికల్స్‌ను పబ్లిక్ చేసుకోవాలంటే 300 డాలర్ల నుంచి నుంచి 10వేల డాలర్ల వరకు అంటే, మన లెక్కలో రూ. 25 వేల నుంచి 9 లక్షల వరకు ఏపీసి చార్జీలను వసూలు చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా స్కోపస్ జనరల్స్ ఒక్కో జర్నల్ ఒక్కోరకంగా చార్జీలను వసూలు చేస్తున్నారు. ఇలాంటప్పుడు లక్షల్లో రూపాయలు వెచ్చించి ఆయా రీసెర్చ్ జర్నల్‌లో ప్రచురించే ఆర్థిక స్థోమత ఎంతోమంది పరిశోధకులకు లేదు. గనుక పరిశోధనలను ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు లేదా ఆయా సంస్థలు, యూనివర్సిటీలు పరిశోధకులకు ఏపీసీ చార్జీల సహకారం తప్పనిసరి. ఈ పబ్లికేషన్స్‌తో ఆయా వ్యక్తులకే కాకుండా సంస్థలకు, యూనివర్సిటీలకు మంచిర్యాంకులు వస్తాయి.

తద్వారా కోట్లాది రూపాయలను వివిధ ఫండింగ్ ఏజెన్సీల నుంచి వివిధ సంస్థలు లేదా యూనివర్సిటీలు పొందే అవకాశం ఉంటుంది. మళ్లీ ఈ డబ్బుల్ని తిరిగి పరిశోధనలకు వెచ్చించడానికి అవకాశమూ లేకపోలేదు. ఇది దేశాన్ని, దేశప్రగతిని ఎంతో ఉన్నత స్థానంలో ఉంచుతుంది.

కేవలం ఐఎస్ఎస్ఎన్ నెంబర్ ఉన్న కొన్ని రీసెర్చ్ జర్నల్స్ స్కోపస్‌లో లేకున్నా యూజీసీ కేర్ లిస్టులో లేకున్నప్పటికీ ఆ లిస్టులో తమ జర్నల్స్ ఉన్నాయని ఆ జర్నల్స్ వెబ్‌సైట్‌లో పెట్టుకుని పరిశోధకులను మోసం చేస్తున్నాయి. కేవలం లాభార్జన ధ్యేయంగా పరి శోధనా పత్రాలను ఈ జర్నల్స్ ప్రచురిస్తున్నాయి. ఒకవైపు నకిలీ పత్రాలను ప్రచురించడం, మరోవైపు నిజమైన పరిశోధకులను కూడా మోస గించడం ఈ జర్నల్స్ నిర్వాహకులు చేస్తున్నారు. అందువల్ల ఇలాంటి జర్నల్స్‌పై యుజిసి నిరంతరం నిఘా పెట్టి వాటిపై సరైన చర్యలు తీసుకోవాల్సిన అసవరం ఉన్నది.

స్కోపస్, యుజిసి కేర్, వెబ్ ఆఫ్ సైన్సెస్, పీర్ రివ్యూ లాంటి మొదలైన రీసెర్చ్ జర్నల్స్‌లో మాత్రమే పరిశోధకులు ప్రచురించుకోవాలని, వాటికే గుర్తింపు ఉంటుందని, వాటికే అధ్యాపక నియామకాల్లో, ప్రమోషన్లలో మార్కులు ఉంటాయని అధ్యాపకులకు, రీసెర్చ్ స్కాలర్స్‌కు విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఆయా యూనివర్సిటీల పైన ఎంతగానో ఉన్నది. అంతేకాదు, ఇది రీసెర్చ్ సూపర్‌వైజర్స్‌గా ఉండే అధ్యాపకుల బాధ్యత కూడా.



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# కబ్జా నిర్మాణాల్లో కాసుల వాటాలు

మొదటి పేజీ తరువాయి

భవనాలు నిర్మించబడినాయన్నారు. ప్రభుత్వ భూమి 308 సర్వే నెంబర్ లో కబ్జాదారులు చొరబడి సీలింగ్ భూమిలో 2008 సంవత్సరంలో పట్టా పాస్ పుస్తకాలు సృష్టించుకుని ఏకంగా సీలింగ్ భూమినే మాయం చేశారన్నారు. దేశాయిపేటలో గ్రామస్తులందరూ ప్రభుత్వ భూమిలో నిర్మించబడుతున్న అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర రెవెన్యూ అధికారులతో పాటు జిల్లా రెవెన్యూ అధికారులకు అనేక పర్యాయాలు వినతి పత్రాలు ఇస్తూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని పోరాటాలు చేస్తూనేవుండగా, వరంగల్ జిల్లా మున్సిపల్ సిటీ ప్లానర్ కిందిస్థాయి అధికారులతో అక్రమ నిర్మాణాలపై చర్య తీసుకోవాల్సింది పోయి భూకబ్జా అక్రమ నిర్మాణాల్లో ప్రత్యక్షంగా సహకరించి నిజాయితీ చాటుకున్నారన్నారు.

**కలెక్టర్ వాకటి కరుణ కూల్చిన చోటే కబ్జా నిర్మాణాలు..**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూ కొలతల కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసిన ఎల్ ప్రభాకర్ తప్పుడు సర్వే నివేదికలు సిద్ధపరిచి భూ కబ్జాదారులకు ఇవ్వడంతో అక్రమ నిర్మాణాలు ప్రారంభమవ్వగా గ్రామంలోని దళితుల పోరాటాలతో అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ ఐఏఎస్ ఛాలెంజ్గా తీసుకొని రెవెన్యూ స్ట్రైకింగ్ ఫోర్స్ సహాయంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారన్నారు. కలెక్టర్ బదిలీ అనంతరం ప్రైవేటు భూ కబ్జాదారులు రెవెన్యూ అధికారులైన ఎమ్మార్వో ఆర్ఐ వీఆర్వో, సర్వేయర్ లపై కోర్టుల ద్వారా కేసులు వేసి ఏడి ప్రభాకర్ సర్వేలో ప్రవేట్ భూమిగా తీల్చారని రెవెన్యూ అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ గతంలో కలెక్టర్ అక్రమ నిర్మాణాలను కూల్చిన చోటే తిరిగి నిర్మాణాలను ప్రారంభించారన్నారు. మున్సిపల్ అధికారుల అక్రమ చేతివాటంతో ప్రారంభమైన అక్రమ నిర్మాణాలు అంతస్తుల మీద అంతస్తులుగా పెరిగిపోయి వెలుస్తున్నాయన్నారు. బల్దియా అధికారులు బరిదేగింపు వల్ల కబ్జా చేయబడ్డ సీలింగ్ పట్టా భూమిని రక్షించే క్రమంలో హైడ్రా వరంగల్ విస్తరించి భూకబ్జాదారులను



తరిమి తరిమి కొడుతూ కటకటాల వెనక్కి పంపబడడంతోపాటు అక్రమ నిర్మాణాలన్నీ కూల్చివేసి ప్రభుత్వ చెరువు శిఖం సీలింగ్ భూముల రక్షణకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. జై భీమ్ జాతీయ దినపత్రికలో వారం రోజులుగా రాస్తున్న అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ రెవెన్యూ అధికారులు స్పందించకపోగా, రాజకీయ నాయకులు పట్టింపు లేకుండా చూస్తున్నారన్నారు. కబ్జాలకు అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అన్ని శాఖల అధికారులపై ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి జై భీమ్ సంస్థ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వబోతున్నామని తెలిపారు.

**"కబ్జా నిర్మాణాలలో కమ్మని సొమ్ము .....మరో ప్రత్యేక కథనంలో**

## జిల్లా అధ్యక్షులను ప్రకటించిన బీజేపీ

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసుకుంది. నూతన అధ్యక్షుల ప్రకటనలో భాగంగా 27 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించగా, మిగతా 11 జిల్లాలకు నూతన రాష్ట్ర అధ్యక్షుడి నియామకం తరువాతే నియమిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 6 రెడ్డి, 6 మున్నూరు కాపు, 4 గౌడ్స్, 2 వైశ్య, 2 ఎస్సీ, 1 కమ్మ, ఆర కటిక, పద్మశాల, పెరిక, ముదిరాజ్ లకు ఒక్కొక్కరి చొప్పున జిల్లా అధ్యక్షులను నియమించింది.

**నియమించిన జిల్లా అధ్యక్షులు..**

జనగామ- సౌడ రమేశ్
వరంగల్- గంట రవి
హనుమకొండ -సంతోష్ రెడ్డి
భూపాలపల్లి- నిశిధర్ రెడ్డి
నల్గొండ -నాగం వర్షిత్ రెడ్డి
నిజామాబాద్ -దినేష్ కులాచారి
వనపర్తి -నారాయణ

హైదరాబాద్ -సెంట్రల్ దీపక్ రెడ్డి
మేడ్చల్ రూరల్ -శ్రీనివాస్
ఆసిఫాబాద్- శ్రీశైలం ముదిరాజ్
కామారెడ్డి -నీలం చిన్నరాజులు
ములుగు- బలరాం
మహబూబ్‌నగర్- శ్రీనివాస్ రెడ్డి'
జగిత్యాల -యాదగిరిబాబు
మంచిర్యాల- వెంకటేశ్వర్లు గౌడ్'
పెద్దపల్లి -సంజీవ రెడ్డి
సికింద్రాబాద్- మహంకాళి భరత్ గౌడ్

## స్విమ్మింగ్ క్రీడాకారులను అభినందించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీస్ హెడ్ క్వార్టర్స్ హనుమకొండ లో 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలలో పతకాలు సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులకు అభినందన సభను వరంగల్ పోలీస్ కమిషనర్ ఐపిఎస్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 28 జనవరి నుండి 01 ఫిబ్రవరి వరకు 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2025 కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై, 4ఐ100 మీటర్స్ ఫ్రీ స్టైల్ రిలే విభాగంలో కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) సాధించిన స్విమ్మింగ్ క్రీడాకారులు ఆర్ఐ (ఎంటిఓ) టీ.శ్రీధర్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గొర్రె శంకర్, పోలీస్ కానిస్టేబుల్స్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), రాపంగి వీరన్న, మహేష్ కర్ణాకర్, భీమగోని ప్రశాంత్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్) అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్), వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ జట్టు మేనేజర్ ఏ.సి.పి నాగయ్య, స్విమ్మింగ్ ఇంచార్జ్ ఆర్.ఐ (ఎంటిఓ) టీ.శ్రీధర్, పోలీస్ ఉన్నతాధికారులు, ఇతర క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.



## ఆరూరి కుటుంబ సభ్యులను పరమర్శించిన వర్ధన్నపేట ప్రజాసంఘ నాయకులు



**జఫర్గడ్(జై భీమ్ న్యూస్)**

జనగామ జిల్లా జఫర్గడ్ మండలం ఉప్పుగల్ లో వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ తల్లి కీ,,శే,,ఆరూరి వెంకటమ్మ పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరమార్శించిన వర్ధన్నపేట ప్రజాసంఘాల నాయకులు కార్యక్రమంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మిద్దపాక రవీందర్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్ టీస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మరిపట్ల అంజయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లాకు కన్వీనర్ జంగిలి భాస్కర్, తెలంగాణ లైసెన్సుడు సర్వేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంకినేని సుధాకర్, వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, ఎల్లయ్య, జంగిల్ బిక్షపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు అక్షరాబ్యాసం చేయించిన కార్పొరేటర్

**వరంగల్, జై భీమ్ న్యూస్:**



ఖిలా వరంగల్ వసంత పంచమి పురస్కరించుకొని ఖిలా వరంగల్ తూర్పు కోట అంగన్వాడీ సెంటర్ సంఘం బడి లో చిన్నపిల్లలకు అక్షరాబ్యాసం స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ చేత చేయించడం జరిగింది ఈ సందర్భంగా పిల్లల్ల తల్లులను ఉద్దేశించి కార్పొరేటర్ సువర్ణ సురేష్ మాట్లాడుతూ ఆ సరస్వతి దేవి అనుగ్రహం తో పిల్లలు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని పిల్లలను ప్రతి రోజు అంగన్వాడీ సెంటర్ కీ పంపించి వారి భవిష్యత్ కు మంచి మార్గం వేయాలని సూచించారు ప్రభుత్వం అందరికి నాణ్యమైన ఆహారం చదువు అందిస్తుందని అందరు ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మేకల స్వర్ణలత ఆశా వర్కర్ కవిత ఆయా పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి చూపిన కేంద్ర ప్రభుత్వం

**ప్రధాని దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన కార్యక్రమాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

**వరంగల్, జై భీమ్ న్యూస్:**



కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేశారని పోచమ్మ మైదాన్ లో కేంద్రం తెలంగాణకు బడ్జెట్ కేటాయింపు విషయంలో చూపిన వివక్షకు నిరసన తెలిపారు ఈ సందర్భంగా ప్రధానీ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య 20 డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేశ్వర్ కాంగ్రెస్ నాయకులు గోరంట్ల రాజు మస్తాన్ సదానందం జన్ను రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తిన

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ వ్యతిరేఖ ప్రభుత్వం

కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి చూపారు

బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారు

కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నిర్మలా సీతారామన్ దొడ్డి దారిన కేంద్ర మంత్రి అయింది

కనీసం సర్పంచ్ కూడా కానీ ఆర్థిక మంత్రికి క్షేత్ర స్థాయిలో

పరిస్థితులు ఎలా తెలుస్తాయి

తెలంగాణ కేంద్ర మంత్రులు చవటలు.. దద్దమ్మలు

తెలంగాణ పౌరుషం ఉంటే తెలంగాణకు నిధులు తీసుకురావాలి

లేదంటే బీజేపీ ఎంపీలు, మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి

ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రానికి వేల కోట్ల నిధులు ఇస్తున్నారు

కేంద్ర బడ్జెట్ ను రాజకీయంగా వాడుకుంటున్నారు

కేంద్రానికి దేశంలోనే అత్యధిక నిధులు తెలంగాణ నుండే వస్తున్నాయి

తెలంగాణ దేశంలో లేదా....? తెలంగాణలో ఉన్నది మనుషులు కాదా.....?

తెలంగాణ అభివృద్ధి వ్యతిరేకి నరేంద్ర మోడీ

రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానించే విధంగా బీజేపీ వ్యవహరిస్తోంది

మతతత్వ పార్టీ నుండి దేశాన్ని కాపాడుకోవాలి



**జనగామ జిల్లా జై భీమ్ న్యూస్**

నాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటునే అవమానించి నేడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం సహకరించకుండా తెలంగాణపై సవతి తల్లీ ప్రేమ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఏఐసిసి, టిపీసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాటాలను గౌరవించి, అమరుల త్యాగాలను గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఏనాడూ తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఒక్క రూపాయి కేటాయించలేదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో మోడీ ప్రధానిగా ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని అన్నారు. నరేంద్ర మోడీ, బీజేపీ పార్టీ మొదటి నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా, అగౌరపరిచే విధంగా, ప్రజల ఆకాంక్షను అవమానించే విధంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే తెలంగాణకు ఏ రకంగా సహకరించడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి అనేక సార్లు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడంలేదని, విభజన హామీలను పరిష్కరించడం లేదని అన్నారు. బీజేపీ పార్టీ ఏ రాష్ట్రంలో ఆ రాష్ట్రానికి వేల కోట్ల నిధులు కేటాయించి రాజకీయంగా లబ్ది పొందే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కేంద్రం అంటే అన్ని రాష్ట్రాల కలయిక అని, దేశంలోని అన్ని రాష్ట్రాలను సమానంగా చూడకుండా వివక్ష చూపడం దుర్మార్గమని మండిపడ్డారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక విధాలా బడ్జెట్ కేటాయించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్టీల్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు, సెంట్రల్ యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటి వంటి అనేక విజ్ఞప్తులు చేసిన ఏ ఒక్కటీ పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో లేదా, తెలంగాణ ప్రజలు పన్నులు కట్టడం లేదా.... దేశంలోనే అత్యధిక జీడిపి, అత్యధిక జీఎస్టి అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. అయిన తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ప్రజలకు తెలిపేందుకే సోమవారం కాంగ్రెస్ పార్టీ రోడ్డు ఎక్కిందని అన్నారు. తెలంగాణ బిజెపి ఎంపీలు నరేంద్ర మోడీకి గంగిరెద్దుల్లాగా తల ఊపడం తప్పితే తెలంగాణ రాష్ట్రానికి ఏం ఒరగబెట్టారని అన్నారు. తెలంగాణ నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు చవటలు, దద్దమ్మలు అని విమర్శించారు. వీళ్ళు పేరుకే కేంద్రమంత్రులని, తెల్లారి లేస్తే ప్రెస్ మీట్ లు పెట్టి కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి తెలంగాణ పై ప్రేమ ఉంటే, తెలంగాణ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. నిజంగా మీకు తెలంగాణ పౌరుషం ఉంటే తెలంగాణకు నిధులకు తీసుకురావాలి లేదంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్రం దేశంలో లేదా, తెలంగాణ తెలంగాణలో ఉన్నది మనుషులు కాదా అని ప్రశ్నించారు. కనీసం సర్పంచ్ కూడా కాకుండా దొడ్డి దారిన కేంద్ర ఆర్థిక మంత్రి అయితే క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు ఎలా తెలుస్తాయని దుయ్యబట్టారు. బిజెపి పార్టీ మొదటి నుండి తెలంగాణ పై వ్యతిరేకత చూపుతూ, రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ని అవమానించే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇలాంటి మతతత్వ పార్టీ నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇప్పటికైనా తెలంగాణ బిజెపి ఎంపీలు నరేంద్ర మోడీ దగ్గర మోకరిల్లకుండా తెలంగాణ అభివృద్ధికి నిధులు తీసుకురావాలని లేకపోతే వెంటనే మీ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

**వలిగొండ జనవరి 3**
**జై భీమ్ ప్రతినిధి**




ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వలిగొండ మండల నెమలి కాల్వ మాజీ సర్పంచ్ వంగాల బిక్షపతి గౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు. రైతుబంధు నేటి వరకు రాలేదని మహిళలకు ఇస్తామని నెలకు 2500 ఇవ్వలేదని తులం బంగారం రాలేదని వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్ రాలేదని నేటి వరకు ఇండ్లు అడ్రస్ లేదని.ఇలాంటి దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక.ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు.

## ప్రజాసమస్యలపై సత్వరమే స్పందించాలి

**ప్రజావాణికి 71 దరఖాస్తులు - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి ఆర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం 71 దరఖాస్తులు అందజేశారని తెలిపారు.అట్టి ఆర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 71 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గణేష్, ఆర్డీవో నారాయణ, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈఓ విద్యాలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ట్రాన్స్జెండర్ గుర్తింపు కార్డులు అందజేసిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం రోజున జిల్లాకి సంబంధించిన ఐదుగురు ట్రాన్సజెండర్స్ కి ట్రాన్స్జెండర్ సర్టిఫికెట్, ట్రాన్స్జెండర్ గుర్తింపు కార్డ్ అందచేసారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి. మహిళ, శిశు, వయోవృద్ధులు మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఎఫ్ఆర్ఓ రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశానుసారం ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా హనుమకొండ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ హన్మకొండ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్పాండే ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైనటువంటి ప్రజలు మరియు ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ... రోజు రోజుకు వివిధ రకాలైనటువంటి క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, కావున ప్రజలందరూ క్యాన్సర్ గురించి, లక్షణాల గురించి అవగాహన కలిగి ఉండాలని పరీక్షల ద్వారా తొలి దశలోని గుర్తించినట్లయితే క్యాన్సర్ వ్యాధిని నయం చేయవచ్చునని ఆమె సూచించారు. అలాగే మారుతున్న జీవనశైలి విధానం వల్ల బిపి, షుగర్ తో పాటు క్యాన్సర్ కేసులు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. న్యాయాసేవధికారి క్షమా దేశ్పాండే మాట్లాడుతూ... ఆరోగ్యంగా జీవించాలని మంచి అలవాట్లు కలిగి ఉండాలని చెడు అలవాట్లకు బానిసలు కాకుండా పౌష్టిక ఆహారం తీసుకోవాలని, ఒకవేళ క్యాన్సర్ సోకిన కూడా అధైర్య పడకుండా డాక్టర్ల సూచనల ద్వారా మంచి పౌష్టిక ఆహారం తీసుకొని ధైర్యంతో మిగతా జీవితాన్ని గడపాలని ప్రతి గవర్నమెంట్ ఆసుపత్రిలో క్యాన్సర్ గురించి తెలియజేయాలని క్యాన్సర్ రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎన్ సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇఫతేదహార్ అహ్మద్ జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ పరీక్షలు చికిత్సల గురించి, వివిధ రకములైన క్యాన్సర్ల గురించి తెలియజేశారు. అలాగే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం క్షమాదేశ్ పాండే ఆసుపత్రిలో నిర్వహిస్తున్నటువంటి క్యాన్సర్ స్క్రీనింగ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ కుంట వైద్యాధికారి,డాక్టర్ ఎన్. దీప్తి, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు టి.రామచందర్, కే. శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్ నరేష్ కుమార, హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు ఆశలు,తదితరులు పాల్గొన్నారు.

## ఏడ్డిమారి గుడ్డిదెబ్బలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది

**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**



ఈరోజు పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే డా. టీ. రామ్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో కేటీఆర్ నీ కేటీఆర్ చేతనైతే నా సొంత ఊరికి పరిగి నియోజక వర్గం దోమ మండలం శివారెడ్డి పల్లి కి రా నువ్వు రాజకీయాలు చేయడానికే నీ జీవితం అంకితం, మీరంతా లాటరీ బ్యాచ్ అని విమర్శించారు. ఈరోజు సాయంత్రం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి కి ఘాటుగా కేటీఆర్ ని విమర్శించినంత మాత్రన పెద్ద నాయకులు అయిపోరూ, దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఈరోజు ప్రధాన ప్రతిపక్షంగా ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద అనుచితమైన వ్యాఖ్యలు చేసిన స్థానిక ఎమ్మెల్యే కి ప్రజలు వచ్చే ఎన్నికల్లో, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా తగిన బుద్ధి చెప్తారనీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాలను అమలు చేయడం చేతకాక కేసీఆర్ ని, కేటీఆర్ ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఫైర్ అయ్యారు.

## పద్మభూషణ్ పురస్కార గ్రహీత నందమూరి బాలకృష్ణ కు అభినందనలు తెలిపిన ఉమర్ ఫారూఖ్ ఖాన్



**సత్యసాయి జిల్లా జై భీమ్ న్యూస్**

: హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ పురస్కార గ్రహీత నందమూరి బాలకృష్ణ కి ముస్లిం నగారా/ అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అభినందనలు తెలిపారు. నటన అనేది ఓ ఉద్యోగంలా భావించకుండా ఓ కళగా ఆరాధించే నటుడు నందమూరి బాలకృష్ణ, అటు నటన, ఇటు రాజకీయాలు, మరో పక్క వైద్యరంగంలో సేవలు.. ఇలా ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పని చేస్తూ తెలుగు చిత్ర పరిశ్రమకు విశేషసేవలు అందిస్తున్న బాలకృష్ణ కృషికి గుర్తింపుగా ఇప్పుడు పద్మభూషణ్ పురస్కారం లభించడంతో తండ్రి ఎన్టీఆర్‌లా బాలకృష్ణకు కూడా తెలుగు భాష అంటే ఎంతో గౌరవం. సినిమాల్లో తెలుగుదనం ఉట్టిపడే పదాలతో డైలాగులు చెప్పే బాలయ్య నిజజీవితంలో కూడా తన ఆహార్యం, అలవాట్లతో ప్రత్యేకంగా కనిపిస్తారు. క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు బాలకృష్ణ. అలాగే ఆయనది ముక్కుసూటితత్వం. నాన్చుడు వ్యవహారం ఆయనకు నచ్చదు. మనసులో ఏముందో అది బయటకు చెప్పడం, నిజాన్ని నిర్భయంగా వెల్లడించడం అలవాటు. ఆరు పదుల వయసులో కూడా ఎంతో చలాకీగా ఉంటూ యువ హీరోలకు గట్టి పోటీ ఇస్తున్నారు బాలకృష్ణ. 'అన్‌స్టాపబుల్' కార్యక్రమంతో దేశ వ్యాప్తంగా ఆయన క్రేజ్ సంపాదించుకున్నారని రాజకీయ నాయకుడిగా కూడా తండ్రి వారసత్వాన్ని కాపాడుతున్నారు. మూడు సార్లు హిందూపరం శాససభ్యుడిగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన బాలకృష్ణ ప్రజా సేవలోనూ తన ముద్రను చాటారు.. 'తెలుగు సినీ దిగ్గజం, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు హృదయపూర్వక అభినందనలు. లెజండరీ ఎన్టీఆర్ వారసత్వాన్ని నిలబెడుతూ...సినిమా, రాజకీయాలు, దాతృత్వంలో మేటిగా నిలిచారు. ప్రజా సంక్షేమానికి మీ అంకితభావం... ప్రత్యేకించి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా లెక్కలేనన్ని జీవితాలకు స్వాంతనను చేకూర్చిందని లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చిందని కోవిడ్ మహమ్మారి సమయంలో వేలాది మందికి మందులు మాస్కులు ఇతర అత్యవసర ఔషధాలు అందించిన ప్రాణదాత మీ సేవలకు ఇది నిజమైన గుర్తింపు. దయాళువైన నేతకు తగిన గౌరవం' అని ఉమర్ ఫారూఖ్ ఖాన్ అన్నారు. 'పద్మభూషణ్ అందుకున్న మీ అందరి బాలయ్యకి ముస్లిం నగారా అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ మిత్రబృందం తరుపున అభినందనలు తెలిపారు. అనంతరం రక్త దాతలకు సామాజిక సేవకులకు త్వరలో నందమూరి బాలకృష్ణ గారి చేతుల మీద పురస్కార కార్యక్రమం గురించి చర్చించామని త్వరలో నిర్వహిస్తామని అన్నారు.

## దాసరి కల్పనకు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం లభించింది

**అభినందించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇటీవల న్యూ ఢిల్లీలో నిర్వహించిన జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలకు దాసరి కల్పన, స్వయం సహాయక సంఘ సభ్యురాలు గ్రామం, మండలం శాయంపేట హనుమకొండకి ఆహ్వానం లభించింది. దాసరి కల్పన స్వయం శాఖ సంఘంలో చేరి అంచలంచలుగా ఎదిగి ఎస్.హెచ్.జి, గ్రామ సంఘం, బ్యాంకు లింకేజీ ద్వారా అనేక జీవనోపాదులను సృష్టించుకుని, ప్రస్తుతం నాన్ ఓవెన్ బాగ్స్ తయారీ యూనిట్ని 20 లక్షల రూపాయలతో శాయంపేటలో ఏర్పాటు చేసుకొని ప్రస్తుతం ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగడం జరిగింది. తను ఈరోజు నెలకు 10 లక్షల టర్నోవర్ కలిగి సంవత్సరానికి కోటి 20 లక్షల టర్నోవర్ తో విజయవంతంగా తన యూనిట్ ని నిర్వహించుచున్నది. తనతో పాటు 8 మంది పేద మహిళలకు ఉపాధి అవకాశం కల్పిస్తోంది. ఈ రకంగా స్వయం సహాయక సంఘం నుండి గొప్పగా ఎదిగినటువంటి మహిళలను గుర్తించి సెర్ప్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఈ నెల 26 న నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం లభించింది. తెలంగాణ రాష్ట్రం నుంచి 12 మంది లక్పతి ధీదీలు పాల్గొనగా అందులో కేంద్ర మంత్రివర్యులతో ముఖాముఖిలో పాల్గొనేందుకు దాసరి కల్పన మాత్రమే ఎంపిక కావడం జరిగింది. అరుదైన అవకాశం లభించింది. తను నిర్భయంగా జాతీయ భాషలో తన సక్సెస్ స్టోరీ నీ కేంద్ర మంత్రివర్యులు ముఖాముఖిలో చర్చించడం జరిగింది. సాధారణ పేద మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా ఇట్టి ఘనత సాధించిన దాసరి కల్పనని సోమవారం రోజున గౌరవ కలెక్టర్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ ఎం శ్రీను, అడిషనల్ డిఆర్ డిఓ సుధీర్, డిపిఎంలు, ఏపీఎం లు పాల్గొనడం జరిగింది.




# పరువు హత్యలపై.. పెదవి మెదపరేం?

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

'తల్లిదండ్రుల ఇష్టాయిష్టాలకు వ్యతిరేకంగా కులాంతర వివాహాలు చేసుకుంటున్న యువతీ యువకులు వందలాది మంది ప్రతి సంవత్సరం దారుణ హత్యలకు గురవుతున్నారు. ఇది చాలా దారుణం. దుర్మార్గం. ఇవి కేవలం చట్టాలు, శాసనాల వల్ల ఆగిపోవు. దానికి సమాజంలో పరివర్తన జరగాలి" అంటూ ఇటీవల పదవీ విరమణ పొందిన చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ తన అసక్తతను వ్యక్తపరిచారు. గత రెండు నెలల కాలంలోనే తెలంగాణలో రెండు పరువు హత్యలు జరిగాయి. ఒకరు సొంత చెల్లెలినే ఒక అన్న ఇబ్రహీంపట్నం సమీపంలో హత్య చేయగా, రెండోది నాలుగు రోజుల క్రితం సూర్యాపేటలో వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటి తాను వివాహం చేసుకున్న అమ్మాయి కుటుంబం చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. గత ఆరు నెలల క్రితం జహీరాబాద్ ప్రాంతంలో కూడా ఇటువంటి ఘటన చేటుచేసుకున్నది. గత పదేళ్లలో 120 మందికి పైగా కులాంతర వివాహాల కారణంగా కుల దురహంకార హత్యలకు బలయ్యారని అనధికార లెక్కలు చెబుతున్నాయి. గతంలో ఇటువంటి దారుణాలను మనం ఉత్తర భారతదేశం నుంచి వింటుండేవాళ్లం. ముఖ్యంగా హర్యానా కాప్ పంచాయతీల దుర్మార్గాలు కథకథలుగా ఉండేవి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇటువంటి ఘోరాలు కనిపించేవి. వినిపించేవి. ఆ హత్యల పరంపర తెలంగాణకు కూడా పాకింది. ఇందుకు గల కారణాలను కొంత లోతుగా పరిశీలించాలి. వీటి మీద ఒక సమగ్రమైన అధ్యయనం జరగాలి. అయితే కులాంతర వివాహాలు సహించలేక జరుగుతున్న కుల దురహంకార హత్యలకు ప్రధాన కారణం కుల వ్యవస్థ. ముఖ్యంగా ఇప్పటికీ హిందూ వ్యవస్థలో, హిందూమతావలంబకులలో కులమనే ఒక దొంతరల, నిచ్చెనమెట్ల వ్యవస్థ మనుషులందరినీ ఒక్కటిగా జీవించడానికి అంగీకరించదు.

అయితే ఈ మధ్యకాలంలో హిందూ మతమనగానే ఉలిక్కిపడే కొంత మంది వ్యక్తులు, సంస్థలు ఇటువంటి దారుణాల సమయంలో నోరు మెదపడం లేదు. గత రెండు నెలల కాలంలో జరిగిన ఘటనలపైన ఏ సంస్థలు స్పందించలేదు. ఇక్కడ ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే, హిందూమతంలో కులాలు లేవని, అందరూ హిందువులేనని భాష్యం చెటుతుంటారు. కానీ ఇప్పటి వరకు కులాలను నిర్మూలించి, సంఘటితమైన ఒక మతాన్ని నిర్మించే బాధ్యతను ఏ హిందూ సంఘం కాని, నాయకులు గాని తీసుకోలేదు.

కుల వ్యవస్థ భౌతికమైన నిర్మాణం కాదు. ఇది మానసిక రోగం. నరనరాన కుల స్వభావం ప్రతికణంలో ఇమిడి ఉన్నది. ఇక్కడ మనుషులు లేరు. కులాల మనుషులు లేరు. ఇక్కడ హిందూ మతం లేదు కులాలు మాత్రమే ఉన్నాయి. ఈ కులాలు కూడా ఒక దాని మీద ఒకటి నిలబడి ఉంటాయి. తాను కింద ఒక మనిషిని తొక్కేస్తుంటాడు. పై కులం కాళ్లను భుజాల మీద మోస్తుంటాడు. ఇక్కడ ధనం, హెూదా, భూమి కులం విషయంలో లెక్కలోకి రాదు. ఒకవేళ పైన ఉన్న కులం పేదరికంలో ఉన్నప్పటికీ ధనవంతులైన కింది వాళ్లతో కలిసి జీవించడానికి, పెళ్లిళ్లు చేసుకొని జీవితాలను పంచుకోవడానికి అంగీకరించరు. ఇక్కడ ఒక సామెతను గుర్తు చేసుకోవాలి. కూటికి పేదోళ్లం కావచ్చు, కానీ కులానికి పేదోళ్లం కాదు అనే ఈ సామెత ఎంత బలమైన వాక్యమో వేల ఏళ్లుగా రుజువవుతున్నది.

సూర్యాపేటలో జరిగిన సంఘటనలో ఒక విషయం వెలుగులోకి వచ్చింది. అందులో వడ్లకొండ కృష్ణ భార్య నాయనమ్మ ఈ హత్యలో కీలక సూత్రధారి అని పోలీసులు తేల్చివేశారు. తన మనవరాలు తక్కువ కులానికి చెందిన వాణ్ణి పెళ్లి చేసుకున్నందున ఆమె సహించలేకపోయింది. కృష్ణను చంపినోడికి తన ఆస్తిని ఇస్తానని చెప్పినట్టు




రిపోర్టులో పేర్కొన్నారు. అంటే ఒక వృద్ధురాలు కులమంటే ఎంత పరువుగా భావించిందో అర్థమవుతుంది. అందువల్ల ఆ కుటుంబమంతా ఏకమై కృష్ణను హత్య చేశారు.

అది వాళ్లకు గర్వకారణం. చాలా గర్వంతో ఉంటారు వాళ్లు. గతంలో పెద్ద నేరస్థులు కాదు. హంతకులు అయి ఉండకపోవచ్చు. ఆ వృద్ధురాలు గతంలో సాయుధ ముఠాలను నడిపి ఉండే అవకాశం లేదు. కాని ఆ దారుణ హత్యను ఆ కుటుంబమంతా సంతోషంగా చేసింది. ఇది వాస్తవ చిత్రం. ఇది ఒక కుటుంబ దుర్మార్గమనుకుంటే పొరపాటే. ప్రధానమైన పాత్ర ఆ గ్రామ కులాల వ్యవస్థది. సొంత కులపోల్లు, పై కులపోల్లు ఏదైనా తగువు వస్తే , మీ పిల్ల ఆ ఎక్కువ కులపోన్ని చేసుకున్నదని, మీకేమీ పరువు ఉందని అనడం సర్వసాధారణంగా జరిగేదే. అంటే కుల వ్యవస్థను కుటుంబం, ఆ తర్వాత కులాల సమాహార నివాసమైన గ్రామం కారణం కాక తప్పదు. అందువల్లనే కాటికి కాలు చాపే ఒక వృద్ధురాలు కూడా పరువు కోసం ఆస్తిని, ప్రాణాన్ని కూడా లెక్క చేయలేదంటే అతిశయోక్తి కాదు.

తర్వాత మూడో బాధ్యత ప్రభుత్వాలది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు నిండాయి. సరిగ్గా అదే రోజు ఈ హత్య జరిగింది. ఒక రకంగా రాజ్యాంగం దాడికి గురైంది. ఆ రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల్లో వివక్షను, అణచివేతను రూపుమాపడానికి సమాన హక్కులు కల్పించడం మాత్రమే కాకుండా, అంటరానితనాన్ని నిర్మూలించే నిబంధనలను కూడా చేర్చుకున్నది. దాని కనుగుణంగానే కొన్ని చట్టాలను కూడా తీసుకొచ్చాం అందులో భాగంగానే ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధక చట్టం రూపొందించుకున్నాం. అందులో కాలానుగుణంగా చాలా సవరణలు, చేర్పులు, మార్పులు చేసుకున్నాం. గతంలోని చట్టాల కన్నా ఈ చట్టం ప్రత్యేకమైనది. ఈ చట్టం నేరస్థులకు శిక్షలను ఖరారు చేయడం మాత్రమే కాకుండా, నేరాలు జరగకుండా నిరోధించే ప్రక్రియను, కార్యక్రమాన్ని ప్రతిపాదించింది.

ఎక్కడైతే ఎస్‌సి, ఎస్‌సిల మీద అత్యాచారాలు జరిగే అవకాశముందో, దాడులు జరిగే పరిస్థితులున్నాయో గమనించి వాటిని నిరోధించడానికి, పోలీసు, ఇతర ప్రభుత్వ విభాగాలన్నీ సమష్టిగా కృషి చేయడాలనేది అందులో పేర్కొన్న ప్రధాన అంశం. కులాంతర వివాహాల విషయంలో రెండు కుటుంబాలను, ఆ గ్రామ ప్రజలను కూడా సమీకరించి వాళ్లను ఎటువంటి సంఘటనలకు పాల్పడకుండా, ప్రోత్సహించకుండా హెచ్చరికలు చేయాల్సి వుంటుంది. ఈ కేసు విషయంలో రెండు కుటుంబాలను పిలిచి మాట్లాడినట్టు తెలిసింది. కాని అక్కడ అమ్మాయి అన్న ఇప్పుడు నిందితులలో ఒకరు. కృష్ణను ఎప్పటికైనా చంపుతామని బెదిరిస్తే అందరూ చూస్తూ వున్నారు. అప్పుడే ఆ వ్యక్తిని అరెస్టు చేసి కేసు పెట్టి ఉంటే కొంత మేలు జరిగేదేమో. కాని పోలీసులు ఆ పని చేయలేదు.

నాలుగో అంశం రాజకీయ నాయకుల పాత్ర. ఇటీవల జరిగిన ఏ సంఘటనలో పాలక పక్షం కానీ, ప్రతిపక్షం కానీ, ఎంఎల్‌ఎలు కానీ, మాజీ ఎంఎల్‌ఎలు కానీ ఎవ్వరూ నోరు మెదపలేదు. నిమ్మకు నీరెత్తినట్టు వున్నారు. తమకు సంబంధం లేని అంశంగా చూస్తున్నారు. అవతలి వాళ్లు దొంతరలో పైన ఉన్నవాళ్లే ఉంటారు కాబట్టి. వాళ్ల ఓట్లకు వాళ్లే కీలకం. అంతేకాకుండా మౌనంగా ఉంటే ఎవరితో గొడవ ఉండదనే భావన. ఇది కూడా రాజ్యాంగ విరుద్ధమే. ఎందుకంటే చట్టాల ద్వారా చట్టసభలకు ఎన్నికవుతున్న ప్రతినిధులు దీనిని బాధ్యతగా తీసుకోవాలి. కాని పూర్తిగా దీనిని విస్మరిస్తున్నారు. అందువల్ల అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్టు ఉంటున్నది. ఇది కేవలం శాంతి భద్రతల సమస్యగానే చూస్తున్నారు. కాని నిజం కాదు. ఇది భావజాల సంఘర్షణ. ఇది భావజాల వైరుధ్యమైనప్పుడు దీనిని కేవలం పోలీసు కేసులు, అరెస్టులు, శిక్షలు మాత్రమే పరిష్కరించలేవు. అందుకే అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, సామాజిక సంస్కర్తలు, ప్రజాస్వామ్యవాదులు ఒక ప్రధాన ఎజెండాగా స్వీకరించాలి.

అందుకుగాను ఒక సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించుకోవాలి. కులమనే ఒక మూఢనమ్మకం కులాల అసమానతలను పోషించి మనుషుల్ని విడగొడుతున్నదనే విషయాన్ని పాఠశాల స్థాయి నుంచే బోధించాలి. కుల విభేదాల వల్ల ఏ దేశం, ఏ జాతి, ఏ గ్రామం పురోగతి సాధించదనే విషయాన్ని ప్రతి మనిషికి, ప్రతి గడపకు చేరే విధంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. గతంలో ప్రతి జనవరి 30వ తేదీన గ్రామగ్రామాన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించేవాళ్లు. గత ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ అటువంటి కార్యక్రమాన్ని నిర్వహించి బాధ్యతాయుతంగా వ్యవహరించింది. దీనిలో అధికారులందరూ పాల్గొని మానవ హక్కుల గురించి, ప్రజల మధ్య సామరస్యం గురించి వివరించి ప్రజలలో సోదరత్వం ఏర్పడే విధంగా కృషి చేయాలనేది దాని లక్షం.

చివరగా, 2012లో భారత లా కమిషన్ ఇందుకు గాను ఒక ప్రత్యేక చట్టం తీసుకు రావాలని ప్రభుత్వాలకు సూచించింది. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఆ బాధ్యతను తీసుకోలేదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. అన్ని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు పూనుకొని పార్లమెంటులో దీనికి గాను ప్రత్యేక చట్టం తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం మీద, రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకు రావాలి. బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు కులం పునాదుల మీద ఒక జాతిని, ఒక నీతిని నిర్మించలేం.

# నగదు పురస్కారం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కేయూ ఎం.ఎల్.ఐ.ఎస్సీ విద్యార్థిని ఇన్ భాగ్యలక్ష్మి కి రిజిస్టార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం పదివేల నగదు పురస్కారం, అవార్డును అందజేశారు. సోమవారం కేయు గ్రంథాలయ విభాగంలో విభాగాధిపతి డా బి. రాధికా రాణి అధ్యక్షతన జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఎం.ఎల్.ఐ.ఎస్సీ 2023 – 24 బ్యాచ్ లో అత్యధిక మార్కులు సాధించిన ఎం భాగ్యలక్ష్మి కి ఖమ్మం శ్రీ వెంపటి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన పదివేల నగదు పురస్కారాన్ని అవార్డు ను ముఖ్య అతిథి ప్రొఫెసర్ రామచంద్రం బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైబ్రరీ సైన్స్ విద్యార్థులకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యా పరంగా తాను ఎదగడంలో గ్రంథాలయం ఎంతో ఉపయోగపడిందని అన్నారు.




వెంపటి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ డాక్టర్ కోలాహలం రామ్ కిషోర్ మాట్లాడుతూ ట్రస్ట్ తరఫున విద్యార్థులను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విభాగాధిపతి డాక్టర్ బి రాధిక రాణి రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ బాధ్యులు సత్యనారాయణ రావు ఈ సందర్భంగా గ్రంథాలయ శాస్త్ర ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కేయూ లైబ్రరీ సైన్స్ పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు పుల్ల కిషోర్, వద్దే రవిచంద్రరావు రాజు, సికేఎం కాలేజ్ లైబ్రేరియన్ అనిల్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ పతంగ్ ఎగురుతుందో?

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

2001లో ప్రారంభమై 2014లో రాష్ట్రసాధన వరకు కొనసాగిన ఉద్యమానికి నాయకత్వం వహించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూడా డీల్ మాంజా, ఖీంచ్ మాంజా రాజకీయాల్ని బాగా అనుసరించారు. ఉద్యమాన్ని ఎప్పుడు ఉధ్రృత లూగించాలో, ఎప్పుడు దాన్ని స్తబ్దతలోకి తీసుకు పోవాలో చంద్రశేఖరరావుకు బాగా తెలుసు. ఆయన అనుసరించిన ఎత్తుగడల కారణంగానే తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమం అంత సుదీర్ఘ కాలం కొనసాగ గలిగింది అనడంలో ఎవరికీ సందేహం ఉండనవసరం లేదు.

'నేను కొడితే మామూలుగా ఉండదు, ఎలా కొడతానో కాంగ్రెస్ నాయకులకు తెలుసు' అన్నారు కెసిఆర్. ఆ మాటలకు అక్కడ కూర్చున్న వాళ్ళు చప్పట్లు కొట్టి ఉండవచ్చు కానీ ప్రజలు దాన్ని వీరత్వం కిందకు తీసు కుంటారు అనుకుంటే పొరపాటు. మీరు కొట్టడం అంటే ఎమ్మెల్యేలను కొనుక్కోవడమా? మంత్రులతోసహా ఎవ రికీ అందుబాటులో లేకుండా పోవడమా? పదేళ్ల కాలంలో ఏనాడూ సచివాలయం మొహం చూడకపోవడమా? పౌరహక్కుల ప్రజా స్వామిక ఉద్యమాలను

'మన హయాంలో ఎంతో అభివృద్ధి జరిగింది. చూడు, ఇప్పుడు భూముల ధరలు పూర్తిగా పడిపోయాయి, ఎకరానికి కోటి రూపాయలు ఉండేది ఇప్పుడు 50 లక్షలు కూడా పలకడం లేదు' అని కెసిఆర్ మాట్లాడారు. అభివృద్ధి అంటే ఏమిటి? భూముల ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరగడమే అభివృద్ధి అనుకోవాలా?

సంక్రాంతికి ఎగురవేసే పతంగుల ఆటలో పేంచ్ అనే ఘట్టం ఒకటి ఉంటుంది. ఆకాశంలో రెండు పతంగులు కొట్లాడుకుంటాయన్నమాట పేంచ్ అంటే. పతంగులు ఎగురవేయడానికి ఉపయోగించే దారం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి సాదీ రెండు మాంజా. అవతలివాడి పతంగును కొయ్యాలంటే మాంజా ఉపయోగపడుతుంది. అవతలివాడి పతంగిని ఓడించడానికి రెండు పద్ధతులుంటాయి. ఒకటి డీల్ మాంజా. రెండు ఖీంచ్ మాంజా. దారం డీల్ అంటే వదులుతూపోతే అవతలివాడి పతంగి కట్ అవుతుందా లేక ఖీంచ్ అంటే లాగితే అవతలివాడి పతంగి కట్ అవుతుందా అనేది వాడిన మాంజాను బట్టి ఉంటుంది. ఇప్పుడు ఈ పతంగుల పురాణం ఎందుకు అనుకోవచ్చు ఎవరైనా.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన 1969 ఉద్యమంలో ఆనాటి ఉద్యమ నాయకుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తరచూ ఈ పతంగుల భాష వాడుతుండేవారు. నావి డీల్ మాంజా, ఖీంచ్ మాంజా రాజకీయాలు అనేవారు ఆయన. ఉద్యమాన్ని పతంగులు ఎగరవేయడంతో పోల్చుతూ చెన్నారెడ్డి రాజకీయాల్లో పట్టువిడుపులు ఎలా ఉండాలో చెప్పడంకోసం పతంగుల ఆటను ఉదహరించేవారు. ఆయనే ఈ ఖీంచ్ మాంజా,- ఢీల్ మాంజా రాజకీయాలను బాగా ప్రచారంలోకి తెచ్చారు.

ఆ తర్వాత కాలంలో అంతకంటే ఉధృతంగా 2001లో ప్రారంభమై 2014లో రాష్ట్రసాధన వరకు కొనసాగిన ఉద్యమానికి నాయకత్వం వహించిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు కూడా ఈ డీల్ మాంజా, ఖీంచ్ మాంజా రాజకీయాల్ని ఆ మాట అనకుండానే బాగా అనుసరించారు. ఉద్యమాన్ని ఎప్పుడు ఉధ్రుతలూగించాలో, ఎప్పుడు దాన్ని స్తబ్దతలోకి తీసుకుపోవాలో



చంద్రశేఖరరావుకు బాగా తెలుసు. ఆయన అనుసరించిన ఎత్తుగడల కారణంగానే తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమం అంత సుదీర్ఘకాలం కొనసాగగలిగింది అనడంలో ఎవరికీ సందేహం ఉండనవసరం లేదు.

రాష్ట్రసాధన అనంతరం 2014 నుంచి దాదాపు తొమ్మిదిన్నర సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న చంద్రశేఖరరావు ఓటమి చవిచూసిన తర్వాత ఈ 14 నెలల కాలంలో బయటకు రాకుండా ఉండిపోవడం కూడా ఈ డీల్ మాంజా, ఖీంచ్ మాంజా రాజకీయాల ఎత్తుగడలో భాగమే అని చాలామంది నమ్ముతున్నారు. ఈ 14 మాసాల కాలంలో అధికార పక్షం ఎన్ని సవాళ్లు విసిరినా, ఎంత రెచ్చగొట్టినా ఆయన చలించలేదు. ఒక్కసారి కూడా శాసనసభ సమావేశాలకు హాజరు కాలేదు. అయితే ఆయన సమకాలీన రాజకీయ పరిణామాలను గమనించడం లేదు అనుకుంటే పొరపాటు. ఆయన కాకలుతీరిన రాజకీయ నాయకుడే.

అందులో సందేహం ఎవరికీ అవసరం లేదు. ఓడిపోయిన మరునాటి నుంచే ప్రజల్లోకి వచ్చి తన శక్తియుక్తులను ఖర్చు చేయడంకంటే కొంతకాలం మౌనంగా వేచిఉండడమే మంచిది అనుకున్నారు. అది మంచిదే, ప్రజలు ఓడించిన రెండో రోజునుంచే అధికారంలోకి వచ్చిన వాళ్ళను తిడుతూ తిరగడంకంటే కొంతకాలం మౌనంగా ఉండి పరిస్థితుల్ని అర్థం చేసుకోవడం విజ్ఞత గల ఏ రాజకీయ నాయకుడైనా చేయవలసిన పని.

అయితే ఇక్కడ రెండు విషయాలు మాట్లాడుకోవాలి. ఓడిపోగానే గెలిచినవాళ్ళని విమర్శించడం మొదలుపెట్టడం సరైనది కాదు, నిజమే. కానీ ప్రజాక్షేత్రంలోకి వెళ్లకుండా, ప్రజలను కలుసుకోకుండా పూర్తిగా దూరంగా ఉండిపోవడం కూడా సరైనది కాదు అనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఆయన ప్రత్యక్షంగా ప్రజాక్షేత్రంలోకి రాకపోయినా ఆయన పార్టీ భారత రాష్ట్ర సమితికి సంబంధించిన ఇతర నాయకులు ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉన్నారు కదా అని చంద్రశేఖరరావు రాజకీయాలను సమర్థించే వారు చెప్పొచ్చు. కానీ ఎంతమంది, ఎంత పని చేస్తున్నా కూడా భారత రాష్ట్ర సమితి వంటి ప్రాంతీయ పార్టీలకు అధినాయకుడు ఒక్కరే ఉంటారు.

ఆయనతోనే ప్రేరణ పొందుతారు, మిగతా ఎంతమంది రెండవ శ్రేణి నాయకులు కష్టపడి పనిచేస్తున్న కూడా. జాతీయ పార్టీల పరిస్థితి అలా ఉండదు.. ఎంతమంది కృష్ణులైనా సిద్ధంగా ఉంటారు. శుక్రవారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో జహీరాబాద్ నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో చంద్రశేఖరరావు మాట్లాడిన తీరు ఇక ఆయన ఖీంచ్ మాంజా రాజకీయాలు మొదలు పెట్టాలనుకుంటున్నారని అనిపించే విధంగా ఉన్నది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, దాదాపు దశాబ్దకాలం పరిపాలన అనుభవం కూడా కలిగిన చంద్రశేఖరరావు మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రావడం మంచిదే.

వచ్చేముందు ఈ 14 మాసాల కాలంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను పూర్తిగా అవగాహన చేసుకుని ఉంటారనే అనుకుంటారు అందరూ. అదొక్కటే కాదు, తాము పరిపాలించిన కాలంలో జరిగిన వ్యవహారాలు, ఓటమికి దారితీసిన పరిస్థితులు మళ్లీ ప్రజల మన్నన పొందడానికి చేయవలసిన పనులు ఇట్లాంటి వాటన్నిటి గురించి ఈ 14 మాసాల కాలంలో ఆయన తీవ్రమైన మేధోమథనం చేసి ఉంటారు అనే అందరూ అనుకుంటారు.

అయితే అలా ఆలోచించేవాళ్లు శుక్రవారంనాటి చంద్రశేఖరరావు ప్రసంగం వినాలి. వింటే ఆయన అటువంటి కసరత్తులేవీ చెయ్యలేదని స్పష్టంగా అర్థం అవుతుంది. 2023లో భారత రాష్ట్ర సమితి ఓడిపోయిన తొలిరోజుల్లో ఆ పార్టీకి సంబంధించిన ఒక సీనియర్ నాయకుడు ఒక సోషల్ గ్యాదరింగ్ లో 'రాష్ట్రాన్ని సాధించి, పదేళ్ల కాలంలో మేము ఇన్ని కార్యక్రమాలు చేస్తే ఎందుకు ఓడిపోయినట్టు?' అన్నప్పుడు చుట్టూచేరిన వాళ్లనుంచి ఠక్కున వచ్చిన సమాధానం 'మీకు పబ్లిక్ కనెక్ట్ పోయింది' అని. 'అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి అయినా సరే చంద్రశేఖరరావును ప్రజలు ఉద్యమ నాయకుడిగా చూస్తారు తప్ప ప్రగతిభవన్ కట్టుకొని చివరికి మంత్రులకు కూడా అందుబాటులోకి రాని పరిస్థితి వస్తే ఎట్లా సహిస్తారు? అందుకే ఓడించారు మిమ్మల్ని' అని చెప్పారు అక్కడ అందరూ. ఈ విషయంలో చంద్రశేఖరరావు ఆత్మవిమర్శ పక్కన పెట్టి కనీసం సమీక్ష అయినా చేసుకున్నట్లు లేరు.

తులం బంగారం ఇస్తానన్నందుకు, వడ్డాణం చేయిస్తాం అన్నందుకు ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటు వేశారు అన్న పద్ధతిలోనే ఆయన మాట్లాడారు. 'నేను కొడితే మామూలుగా ఉండదు, ఎలా కొడతానో కాంగ్రెస్ నాయకులకు తెలుసు' అన్నారు ఆయన. ఆ మాటలకు అక్కడ కూర్చున్న వాళ్ళు చప్పట్లు కొట్టి ఉండవచ్చు కానీ ప్రజలు దాన్ని వీరత్వం కిందకు తీసుకుంటారు అనుకుంటే పొరపాటు. మీరు కొట్టడం అంటే ఎమ్మెల్యేలను కొనుక్కోవడమా? మంత్రులతోసహా ఎవరికీ అందుబాటులో లేకుండా పోవడమా? పదేళ్ల కాలం లో ఏనాడూ సచివాలయం మొహం చూడకపోవడమా? పౌరహక్కుల ప్రజాస్వామిక ఉద్యమాలను అనుమతించకపోవడమా? అని ప్రశ్నిస్తారు.

శుక్రవారంనాటి సమావేశంలో ఆయన ఇంకొక మాట అన్నారు. 'మన హయాంలో ఎంతో అభివృద్ధి జరిగింది. చూడు, ఇప్పుడు భూముల ధరలు పూర్తిగా పడిపోయాయి, ఎకరానికి కోటి రూపాయలు ఉండేది, ఇప్పుడు 50 లక్షలు కూడా పలకడం లేదు' అని మాట్లాడారు. అభివృద్ధి అంటే ఏమిటి? భూముల ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరగడమే అభివృద్ధి అనుకోవాలా? చంద్రశేఖరరావు ఒకప్పటి గురువు చంద్రబాబునాయుడు ఇటువంటి మాటలే మాట్లాడుతుంటారు. సంపద సృష్టించడం తనవల్ల మాత్రమే అవుతుంది అని చెప్పుకునే క్రమంలో హైటెక్ సిటీ దగ్గర లక్ష రూపాయలకు ఎకరం ఉన్న భూమి ఇప్పుడు 100 కోట్లకు ఎకరం అయింది అని చెప్తుంటారు. అదంతా తాను సృష్టించిన సంపద అంటారు. దీనివల్ల సామాన్య ప్రజలకు ఒరిగిందేమిటి అనేది ప్రశ్న. అభివృద్ధి అంటే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటం అన్న విషయం మన రాజకీయ నాయకులు ఎప్పుడో మర్చిపోయారు.

సరే ఇప్పుడు మళ్ళీ చంద్రశేఖరరావు ప్రజాక్షేత్రంలోకి రావడం గురించి మాట్లాడుకుంటే ఆయనే స్వయంగా రంగంలోకి దిగక తప్పని పరిస్థితులు నెలకొంటున్నాయి. భారత రాష్ట్ర సమితిని పూర్తిగా బలహీనపరిచి ఆ స్థానంలోకి తాను వచ్చి తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకునే ప్రయత్నంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఒక అంశంలో మాజీ ముఖ్యమంత్రి కుమారుడు కెటి రామారావు మీద ఎసిబి కేసు పెట్టగానే ఆ వెనకాలే ఈడీని ప్రయోగించింది.

ఇప్పటికే ఆయన కుమార్తె కవిత ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆ కేసులో ఆమె అయిదు మాసాలు జుడీషియల్ రిమాండ్‌లో తీహార్ జైలులో ఉండి బెయిల్ మీద విడుదల అయి ఇప్పుడిప్పుడే తిరిగి క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్న సమయంలో కేరళ మద్యం కుంభకోణంలో ఆమె పాత్ర ఉందంటూ అక్కడి కాంగ్రెస్ పక్షం ఆరోపణలు చేసింది. పాలక్కాడ్ ప్రాంతంలో ఏర్పాటయిన ఒక కంపెనీ ఒయాసిస్‌కు మద్యం తయారీ కాంట్రాక్టు ఇప్పించడంలో ఆమె పాత్ర ఉందని, అక్కడి ముఖ్యమంత్రి పినరయి విజయన్, అబ్కారీ మంత్రి కలిసి మంత్రివర్గ ఆమోదం లేకుండా కవిత కోరిక మేరకు ఈ పని చేశారని కేరళ ప్రతిపక్ష నాయకుడు రమేశన్ ఆరోపించారు.

కేరళ ప్రభుత్వం నుండి వివరణ ఏమీ వచ్చినట్టు లేదు కానీ కవిత మాత్రం ఈ వార్తను ఖండించారు. కేరళలో అధికారంలో ఉన్న మార్క్సిస్ట్ పార్టీ, కవిత ప్రాతినిధ్యం వహిస్తున్న బిఆర్ఎస్ రెండూ కేంద్రంలోని బిజెపితో పొసగని పార్టీలే. కాంగ్రెస్ చేసిన ఆరోపణలను కేంద్రం సీరియస్‌గా ఎందుకు తీసుకుంటుంది అనుకోడానికి వీల్లేదు. తెలంగాణలో ఫార్ములా ఈ- కార్ రేస్ కేసు పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా. ఈడీ రంగంలోకి దిగలేదా? కేరళలో మాత్రం పట్టించుకోదని ఎందుకు అనుకోవాలి?

కెసిఆర్ శుక్రవారంనాడు జహీరాబాద్ పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడినప్పుడు 'ప్రాజెక్టుల నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మూలనపెట్టింది కాబట్టి వాటి సాధనకోసం ఉద్యమం చెయ్యాలి, ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి మళ్ళీ మనమే అధికారంలోకి వచ్చి వాళ్ళను కాపాడాలి' అన్నారు. ఆయన మరి కొంతకాలం ఈ ప్రభుత్వ పనితీరును గమనించేందుకు వేచి చూసే పరిస్థితులు లేకుండాపోవడానికి అవి మాత్రమే కారణాలు కావని అర్థం అవుతున్నది. 'నేను కొడితే మామూలుగా ఉండదు' అన్న కెసిఆర్ మాటలకు జవాబుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ముందు నువ్వు చక్కగా నిలబడు, అప్పుడు చూద్దాం' అన్న స్పందనను కెసిఆర్ ఎలా స్వీకరిస్తారో చూడాలి. ముఖ్యమంత్రి సవాలును స్వీకరించి శాసనసభకు కూడా వెళ్తారా? ఏది ఏమయినా, ఎవరు అవతలిపక్షం పతంగిని కోస్తారు? ఎవరు మిగిలిపోయిన దారాన్ని చరకాకు చుట్టుకుని ఇంటిదారి పడతారు? అనే విషయం తేలేది నాలుగేళ్ల తరువాతే.

---

# తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలకు నిధులు పెంచండి

**ప్రతిపాదిత బ్రేక్ ఫాస్ట్ స్కీం కు సహకారం అందించండి**
**కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవితో చర్చించిన మంత్రి సీతక్క**
**సీతక్క ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**
**తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాన్ని ప్రశంసించిన కేంద్ర మంత్రి**
**సీతక్కను శాలువాతో సత్కరించిన అన్నపూర్ణాదేవి**
**సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కి ధన్యవాదాలు తెలిపిన సీతక్క**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఢిల్లీలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవితో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క సోమవారం నాడు భేటీ అయ్యారు. అంగన్వాడీ సెంటర్లకు అదనపు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల కోసం అల్పాహర పథకాన్ని అమలు చేసేందుకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరాన్ని వివరించారు. టీజీ ఫుడ్స్ చైర్మన్ ఎం ఏ ఫహీం, మహిళా శిశు సంక్షేమ శాఖ కమీషనర్ కాంతి వెస్లీతో కలిసి, మంత్రి సీతక్క కేంద్ర మంత్రికి వినతి పత్రం సమర్పించి గంట పాటు చర్చించారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలతో పాటు.. అంగన్ వాడీ చిన్నారులకు అల్పహార పథక అవసరాన్ని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 35,700 ఎడబ్ల్యుసిలు పనిచేస్తుండగా.. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీమ్ (ఐసిడిఎస్) ద్వారా మహిళలు, పిల్లలకు సంపూర్ణ పోషణను అమలు చేయడంలో తెలంగాణ అగ్రగామిగా ఉందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు మంత్రి సీతక్క. ప్రస్తుతం 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల 8.6 లక్షల మంది పిల్లలకు సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం ద్వారా పూర్తి వేడి భోజనంతో పాటు గుడ్డు, స్నాక్స్ కు చిన్నారులకు అందచేస్తుంది. అయితే వివిధ కారణాల వల్ల కరోనా తర్వాత పలువురు చిన్నారులు పోషకార లోపంతో భాదపడుతున్నారు. అందుకే అంగన్వాడీ చిన్నారుల పోషణను మెరుగు పరిచేందుకు అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదిత బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేస్తే చిన్నారులు ప్రతిరోజూ అదనపు పోషకాహారం అందుకుంటారు. దీంతో పాటు చిన్నారులు ప్రీ-స్కూళ్లకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహిస్తుంది. ఈ స్కీం వల్ల 8.6 లక్షల మంది అంగన్ వాడీ చిన్నారులు ప్రయోజనం పొందుతారు. ఒక్కో చిన్నారికి రోజుకు అల్పాహారం కోసం రూ. 8 ఖర్చు అయ్యే అవకాశాలు న్నాయి. అంటే ఈ పథకం అమలు చేయాలంటే ఏడాదికి రూ. 206 కోట్లు ఖర్చు అవుతాయి. ఈ నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో బ్రెక్ ఫాస్ట్ స్కీం అమలు కోసం కేంద్ర సహకారాన్ని కోరారు మంత్రి సీతక్క. చిన్నారుల పోషకాహార



అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ స్కీం ప్రతిపాదనను కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి ప్రశంసించారు. చిన్నారులకు అల్పాహారాన్ని అందించే ఆలోచన చేయడం గొప్ప విషయమని అభినందించారు. చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ స్కీంకు కేంద్రం నుంచి సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి వెల్లడించారు. బడ్జెట్ సమావేశాల్లో చర్చించి నిధులు మంజూరు కు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో తెలంగాణలో తాను పర్యటించి..మహిళా శిశు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అధ్యయనం చేస్తామని పేర్కొన్నారు. తమ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

---

# వలిగొండ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**ధరణిపై తహసిల్దార్‌తో సమీక్ష**

వలిగొండ ఫిబ్రవరి 3 జై భీమ్ ప్రతినిధి .

వలిగొండ తహసిల్దార్ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధరణిపై తహసిల్దార్. శ్రీనివాసరెడ్డి తో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయ సిబ్బందితో మాట్లాడి పెండింగ్లో ఉన్న అప్లికేషన్లు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. కోర్టు రిజిస్టర్ ని పరిశీలించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని కుల ధృవీకరణ కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ వంటి సేవలను మీసేవ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు.



సమస్యలపై సమరంగా
జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# ట్రై సిటి పట్టణ ప్రజలకు ట్రాఫిక్ పోలీసుల సూచనలు

**ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



అభివృద్ధి పనుల లో భాగంగా హన్మకొండలోని అలంకార్ సెంటర్ కి దగ్గర్లో ములుగు ఎక్స్ రోడ్ నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే దారిలో డ్రైనేజీ వాటర్ పోవడం కోసం మెయిన్ రోడ్ పై డ్రైన్ నిర్మించవలసి వచ్చింది. రెండు వైపులా వచ్చే, వెళ్లే వాహనాలను ఒక వైపు నుంచి వెళ్లే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. కావున 3 ఫిబ్రవరి 2025 నుండి లారీలు, ఆర్టీసీ బస్సులు, రెడీమిక్స్ వాహనాలు, ట్రాక్టర్లు, ఇతర కమర్షియల్ వాహనాలను ములుగు ఎక్స్ రోడ్డు నుండి వేయి స్తంభాల గుడి మీదుగా అనుమతించబడవు. కనుక ఇట్టి వాహనాలు అన్ని ములుగు ఎక్స్ రోడ్డు నుండి పెద్దమ్మగడ్డ నుండి కేయు జంక్షన్ వైపు ప్రయాణించాలి. అలాగే హన్మకొండ బస్టాండ్ , నక్కలగుట్ట, కాజీపేట వైపు వెళ్ళవలసిన టూవీలర్స్, ఆటోలు, కార్లు మొదలగు వాహనాలు అలంకార్ సెంటర్, కాపువాడ, బాలంజినేయ స్వామి దేవాలయం మీదుగా ప్రయాణించాలి. వేయిస్తంభాలు గుడి నుండి అలంకార్ సెంటర్ వరకు, మరియు అలంకార్ సెంటర్ నుండి బాలాంజినేయస్వామి దేవాలయం వరకు రోడ్ కి రెండు వైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయరాదు. మరియు రిపేరింగ్ వాహనాలను రోడ్ పై రిపేర్ చేయరాదు. ఈ మార్గంలో ఇతర తోపుడు బండ్లు కూడా అనుమతించబడవు. కావున ఈ మార్గంలో ప్రయాణించే వారు ఇతర మార్గాల రోడ్లలో ప్రయాణించి తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ పోలీసులకి సహకరించాలని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజావాణి వినతులు త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజావాణిలో స్వీకరించిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతిలతో కలసి ప్రజల నుండి పాలన్ సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు (103) రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందులో భూ సంబంధిత సమస్యల పై 34, కలెక్టరేట్ 16, డిఆర్డిఓ- 4, జిడబ్ల్యూఎంసి -7, పోలీసు శాఖ-7, ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తులు పెండింగ్లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. సీఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో మహిళ అఘోరి?

**రాజన్న సిరిసిల్ల జిల్లా జై భీమ్ న్యూస్**

వేములవాడ రాజన్న ఆలయంలోని దర్గాను కూల్చివేస్తామన్న అఘోరి, తన శపథం నెరవేర్చుకో వడంలో విఫలమైంది, ఆలయం వైపు బయలుదేరిన అఘోరిని, తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామ శివారులో ఈరోజు సాయంత్రం పోలీసులు ఆపివేశారు. తను కారులో నుంచి దిగకపోవడంతో పోలీసులు మహిళా అఘోరి వాహనాన్ని టోయింగ్ వ్యాన్ తో బంధించి హైదరాబాద్ రూట్లో పోలీసులు తరలించారు. దర్గాను కూల్చి వేస్తానని అఘోరి ముందే చెప్పారు. దాంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వేములవాడ పట్టణానికి నలువైపులా పోలీసులు మోహరించారు. పోలీసులకు తలనొప్పిగా మారిన మహిళా అఘోరీ వ్యవహారం, రోజురోజుకు మితిమీరి పోతుంది, రోజు ఏదో ఒక ఊరికి వెళ్లడం స్థానికులతో గొడవ పడడం గ్రామస్తుల తో వాగ్వాదం పెట్టుకోవడం...రచ్చ రచ్చ చేయడంతో అఘోరి పై చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

# అబద్ధాల పునాదిపై అయోధ్య రామాలయం

**జై భీమ్ న్యూస్(హైదరాబాద్)**

అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చేయడం గురించి, అది రా ముడి జన్మస్థలం అని అరెస్సెస్ - బీజేపీలు ప్రకటించడం గురించి దేశంలో చాలా కాలంగా చర్చ జరుగుతూ ఉంది. ఈ వివా దం గత పాతికేళ్ళ నుండే కాదు,కొన్ని శతాబ్దాలుగా సాగు తూ ఉంది. సుప్రీం కోర్టు తీర్పు కూడా అది రాముడి జన్మ స్థలమని నిర్ధారించలేదు. పైగా బాబ్రీ మసీదును కర సేవ కులు కూల్చడాన్ని నేరంగా పరిగణించింది.కూలగొట్టిన చోటే రామాలయం కట్టుకోవడానికి అనుమతించలేదు.అందుకే, ఆలయ నిర్మాణం ఆ స్థలానికి దూరంగా కడుతు న్నారు. అంతమాత్రానికి మసీదు ఎందుకు కూల్చాల్సి వచ్చిందో, దాని వెనక రాజకీయ మేమిటో ఈ దేశ ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. మరో వైపు అయోధ్యలో రామ మందిరం దివ్యంగా నిర్మాణమవుతూ ఉంది. అందుకోసం వేల ఇండ్లు ధ్వంసం చేసిన సంగతి, పురాతన కట్టడాలు కూల్చేసిన సంగతి మీడియా కప్పిపుచ్చింది. ఇండ్లు కూల్చిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా అందరినీ నిరాశ్రయుల్ని చేసిన సంగతి మోడీ మీడియా మరుగు పరిచింది. సమస్యను పరిష్కరించే దిశలో కా కుండా సమస్యలు పెంచే దిశలో బీజేపీ ప్రభుత్వం ముందుకు వెళ్ళింది.

భారత రాష్ట్రపతిని గానీ, బీజేపీ అగ్రనేతలను గానీ, ఇతర మతా ల మతపెద్దలను గానీ ఆహ్వానించలేదు. పరిస్థితి గమనించి విపక్షాల కూటమి 'ఇండియా' రాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి వెళ్ళకూడ దని నిర్ణయించుకుంది. సృష్టికారకుడు, సర్వశక్తి సంపన్నుడూ అయిన దేవుడు తనకు తానే వెళ్ళి విగ్రహంలో ప్రాణప్రతిష్ట చేసుకోవాలి గానీ, ఎవరో ఒక తుచ్ఛ మానవుడితో ప్రాణప్రతిష్ట చెయించుకోవటమేమి టని హేతువాదులు ప్రశ్నించారు. సనాతన ధర్మం గురించి గొప్పగా ఉపన్యసించే ప్రధాని భార్య లేకుండా పూజలెలా చేస్తాడని మఠాధిప తులంతా ఛీత్కరించారు. ఎందుకు ఎన్ని అన్నా, తాను అనుకుంటున్న ఈ హిందూ దేశానికి తనను తానే రాజుగా ప్రకటించుకుంటున్నట్టు ఆర్భాటం చేశాడు ప్రధాని. ఒక మత కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్ర మంగా మార్చేశాడు. ఆ రోజు దేశవ్యాప్తంగా సెలవు ఇవ్వడం అవసరం లేదు. అదీగాక,ఆసుపత్రులు మూసివేయడం మరింత దారుణం. వి మానాశ్రయం నుండి రామాలయం దాకా రోడ్డు మీద రాముడి కటౌట్లు మోడీ కటౌట్లు పెట్టారు. దేవుడితో సమానంగా ఈ మానవుడి బొమ్మ లేమిటని స్థానికులు ఆగ్రయిస్తే, మోడీ కటౌట్లు రాత్రికి రాత్రి తొలగిం చారు. ఏమైనా రాముడి స్థాయి తగ్గించి, మోడీ తన స్థాయి పెంచుకు న్నాడని విమర్శలు వెల్లువెత్తాయి. బాబ్రీ మసీదు కూలగొట్టిన సంద ర్భంగా మత ఘర్షణల్లో రెండు వేలకు పైగా మరణించిన విషయం గానీ, కూలగొట్టిన మసీదుకు బదులుగా కొత్త మసీదు నిర్మాణానికి ఐదె కరాల స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం గానీ ఎవరూ మాట్లాడటం లేదు,తప్పు కదా అదీ?

ఇవన్నీ ఇలా ఉంటే చరిత్ర ఏం చెబుతోందీ? బాబర్ అయోధ్యలో మసీదు కట్టించాడా? దేవాలయాన్ని కూల్చి కట్టించాడా? బాబ్రీ మ సీదు ఆరు డిసెంబర్ 1992న కూల్చేసిన తర్వాత ఆ మసీదు అడుగున ఆర్కియాలజీ విభాగానికి ఏ ఆధా రాలు దొరికాయీ? లాంటి విషయాల మీద చరిత్ర కారులు పరిశోధకులు ఏం చెప్పారో తెలుసుకోవడా నికి తప్పని సరై నేను కూడా చరిత్ర పొరల్లోకి వెళ్ళాల్సి వచ్చింది. మొఘల్ చక్రవర్తి బాబర్(1483-1530 %జ.జు% )కు తన దినచర్య (డైరీ) రాసుకునే అలవాటు ఉండేది. దాన్ని ఆయన చాగ్తాయే-తుర్కీ అనే తన మాతృభాషలో రాసుకున్నాడు. అది 'తుజక్ ఏ బాబ్రీ' గా వెలువడింది. దాన్ని బాబర్ మనుమడు అక్బర్ ద గ్రేట్ (1542-1605 %జ.జు%) తన ఆస్థాన పండితుడితో ఫారసీ భాషలోకి అనువదింపజేశాడు. అప్పుడు అది 'బాబర్‌నామా' గా వెలుగు చూసింది. వీటిలో బాబ్రీ మసీదు ప్రస క్తి లేదు. చాలా కాలం తర్వాత బ్రిటీష్ పరిపాలనా కాలంలో బివిరిడ్జి (%ూఅఅవ్వ రాబయిఅఖుష్ట్ర దీవజవతీవఅస్రవ%) అనే రచయిత్రి భారతదేశం సందర్శించినపుడు తుజక్ ఐ బాబ్రీ-బాబర్



నామా రెండింటినీ చది వి, వాటి ఆధారంగా 'మెమొయిర్ ఆఫ్ బాబర్' పేరుతో 1921లో ఇంగ్లీషు అనువాదం తెచ్చా రు- ఇందులో కూడా బాబర్ మసీదు కట్టించిన విషయం లేదు. మూలగ్రంథాల్లోనే లేనప్పుడు అనువాదంలో ఎందుకుంటుందీ? %×ఎఅ దీఘ్ఖు -% అనే అరబ్ యాత్రికుడు ఆ కాలం లో తన అనుభవాలనన్నింటినీ %=×నూూ% అనే గ్రంథంలో నిక్షిప్తం చేశాడు. అందులో కూడా బాబర్ మసీదు కట్టించిన విషయం లేదు.

ఆనాటి గ్రంథాలలో ఎక్కడా బాబర్ హిం దూ దేవాలయం కూలగొట్టించాడని గానీ, అదే స్థలంలో మసీదు కట్టించాడని గానీ లేదు. అస లు ఆయన జీవిత కాలంలో ఆయోధ్యకు వెళ్ళనే లేదు. తన మంత్రులను గానీ. సైన్యాధికారు లను గానీ పంపి అక్కడ దేవాలయమేదీ కూల గొట్టించలేదు. మసీదు కూడా కట్టించ లేదు. అంతే సిర్సా-ఘఘరా నదుల సంగమానికి బాబర్ 28 మార్చి 1528 %జ.జు% న ఒకసారి వెళ్ళాడు. అది అవధ్ ప్రాంతం. అక్కడికి అయోధ్య 72 మైళ్ళ దూరంలో ఉంది, వీరి విషయాలు అలా ఉంచి %-% రామ భక్తుడు 'రామ్ చరిత్ మానస్' రాసిన కవి పుంగవుడు తులసీదాస్, రామ మందిరాన్ని తురుష్కరాజులు కూలగొ డితే ఊరుకుంటాడా? వళ్ళు మండి తన ఆక్రో శాన్ని భక్తిపూర్వకంగా ఆ రాముడికి నివేదించు కోవాలి కదా? నివేదించుకోలేదు- ఆయనే మైనా వేరే విషయాలు రాశాడా? లేదే %-% కేవ లం రామచరిత్ మానసే రాశాడు. అలాంట ప్పుడు తన కాలంలో జరిగిన రామాలయ వి ధ్వంసం గురించి రాయకుండా ఉంటాడా? ఉండడుకదా? వీటన్నిటి సారాంశం ఏమిటంటే అయోధ్యలో బాబర్ అనే ముస్లిం రాజు హిం దూ దేవాలయాన్ని కూలగొట్టించ లేదు. అదే స్థలంలో తన పేరుతో మసీదు కట్టించలేదు -ఇది స్పష్టం! ఈ పరిశీలనల్లో ఒక ఫలకం కూడా దొరికింది. దాని మీద బాబర్ ఆదేశాల మేరకు ఆయన కమాండర్ మీర్ బాఖీ (బాఖీ తష్కండి) బాబ్రీ మసీదు కట్టించాడని ఉంది. అంతేగాని దాని మీద హిందూ దేవాలయం కూల్చి కట్టాడని లేదు. నిపుణులు దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తేల్చిం దేమంటే ఆ ఫలకం 16వ శతాబ్దం నాటిది కాదని అందులోని భాష శైలి ఆధునిక కాలానికి చెందిందని %-% 19వ శతాబ్దంలో ఎవరో రాసి పెట్టిందని తేల్చారు. దానితో ఆ చిన్న ఆధారం కూడా పరిక్షకు నిలబడలేదు.

సరే మరి, ఎవరూ కట్టించకపోతే అయోధ్యలో మసీదు ఎలా వచ్చిందీ? అనే అనుమానం సహజంగా వస్తుంది. మరింత విస్తృత పరిశోధనల తర్వాత మరి కొన్ని విషయాలు బయటికొచ్చాయి. చరి త్రకారుడు సశీల్ కుమార్ 'ద డిస్పూటెడ్ మాస్క్' అనే పేరుతో తన పరిశోధనలు గ్రంథస్థం చేశాడు. రొమిల్లా థాపర్, కునాల్ చక్రవర్తి, సుదిర జైస్వాల్ వంటి ప్రసిద్ధ చరిత్ర కారులు కూడా ఈ విషయాలు చర్చించారు. అయోధ్య బాబ్రీ మసీదును మొదట 'జామా మసీదు' అనే పిలిచేవారు. చాలాకాలం దానికి అ పేరే వాడుకలో ఉంది. 1855 తర్వాతే దాన్ని బాబ్రీమసీదు అనడం ప్రారంభించారు. పురాతన నిర్మాణాలు బాగా అధ్యయనం చేసిన నిపుణులు నిర్ధారించిందేమంటే -14-15 శతాబ్దాల మధ్య కాలంలో దాన్ని జోన్‌పూర్ షర్కీ రాజులు కట్టించారని! వారు కట్టించిన ఇతర మసీదుల గోపురాలు, లోపలి దూ లాలు, స్థంభాలు, గోడల నిర్మాణం ప్రవేశద్వారం (ఆర్చ్) వగైరా క్షుణ్ణం గా పరిశీలించిన తర్వాత వారు ఆ నిర్ణయానికి వచ్చారు. ఈ 'బాబ్రీ మసీదు' జోన్‌పూర్ షర్కీ రాజులు కట్టించిన షాహీ అటల మసీదుకు పూర్తి నకలు (డూప్లికేట్ నమోనా)గా ఉంది. అందువల్ల తెలుసుకోదగ్గ విషయమేమంటే బాబర్‌కు బాబ్రీ మసీదుకు ఎలాంటి సంబంధంలే దని! ఇలాంటి చారిత్రక విషయాలు తెలుసుకోకుండా మిడిమిడి జ్ఞానం తో రాజకీయాలు చేయాలన్న కుట్రతో ఎందరో ఎన్నో మాట్లాడారు. ఇంకా మాట్లాడుతూనే ఉన్నారు. అయితే అవన్నీ అబద్దాలు.

అయోధ్యను పూర్వం సాకేత్ అని పిలిచేవారు. సాధారణ శకం 5వ శతాబ్దంలో స్కందగుప్తుడు దాని కి అయోధ్య అని పేరు పెట్టాడు. 1818 జ.జు లో ఫైజాబాద్ జిల్లాకు సంబంధించిన అధికారి దారే ఫరా బక్ష్ ఒక డాక్యుమెంట్ విడుదల చేశా డు. అందులో గూడా హిందూ దేవా లయ-బాబ్రీ మసీదుల ప్రసక్తి లేదు. 1979-80లలో ఆర్కియాలజిస్ట్ బి.బి.లాల్ ఆయోధ్య ప్రాంతంలో విస్తృతంగా తవ్వకాలు నిర్వహించాడు. ఆయన ఉద్దేశమేమంటే, వాల్మికి రామాయణంలోని వర్ణనల ప్రకారం అక్కడ ఆధారాలేమైనా దొరుకుతాయే మోనని! వాల్మికి రామాయణాన్ని నిరూపించాలన్న పట్టుదలతో చాలా కష్టపడ్డారు. రామాయణంలో వాల్మికి వర్ణించిన ప్రదేశాలు, రాముడికి- సీతకు సంబంధించిన వస్తువులు, వారున్న ఇల్లు వంటి వాటి ఆధారాలు తవ్వి తీద్దామని ఆరాటపడ్డాడు. కానీ ఫలితం దక్కలేదు. సాధారణ శకానికి పూ ర్వం 8వ శతాబ్దం నుండి కొన్ని ఆధారాలు లభించాయే గాని-అవి దేవుడైన రాముడికి సంబంధించి నవి కావు. అంత శ్రమకోర్చి చేసిన పనిని బి.బి.లాల్ గ్రంథస్థం చేయలేదు. ఆయన అనుకున్నది దొరకనందుకు బహుశా ఆయనకే నామోషీగా తోచిందేమో-'%చీశ్రీష్ట్రఅఅస్త్ర శీట ంజూవఎఅవశ్రీ ×త్వతీవర్-ఝం టశీబఅం%'- అని చెప్పుకున్నాడు. ఇండియన్ ఆర్కియాలజీ రివ్యూ జర్నల్ రెండు సంచికల్లో ఆయన కృషిని కొంత నమోదు చేసింది. అందులో %చీశ్రీష్ట్రఅఅస్త్ర% అనే ఉంది. 1969-70 ప్రాంతంలో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ బృందం అయోధ్యలో కొంత అధ్యయనం చేసింది గానీ కొత్త సమాచారం ఏదీ ఇవ్వలేక పోయింది.

సర్వే ఆఫ్ ఇండియా : భారతదేశపు తొలి డైరెక్టర్ జర్నల్ ఆఫ్ ఆర్కి యాలజీ అలెగ్జాండర్ కన్నింగ్‌హం దేశవ్యాప్తంగా తవ్వకాలు జరిపిం చాడు. ఎక్కడ తవ్వినా బౌద్ధానికి సంబంధించిన శిల్పాలు, స్థూపాలు బయటపడసాగాయి. 1862-63 %జ.జు%లో అయోధ్యలో కూడా తవ్విం చాడు. అక్కడ రెండు బౌద్ధ స్థూపాలు విశాలమైన ఒక బౌద్ధ విహారం బయటపడ్డాయి. వాటిని పరిశీలించి అవి మౌర్య చక్రవర్తి అశోకుడి కాలంవి అని ఆయన నిర్ధారించాడు. వాస్తవానికి సాకేత్/అయోధ్య ఒక గొప్ప బౌద్ధ క్షేత్రంగా వెలసిల్లిందని చీనా యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ చెప్పింది కూడా అదే! 300-400 %జ.జు% మధ్య వెలువడిన బౌద్ధ జాతక కథల ప్రకారం-దశరథుడి, ఆయన కుమారుడు శ్రీరామచంద్రుల రా జధాని ఆయోధ్య కానేకాదు. వారి రాజధాని వారణాసి! 5-8 %జ.జు% శతాబ్దాల మధ్య మొదటి/ పద్నాలుగవ జైన తీర్థంకరుల జన్మస్థానం అయోధ్య! ఇక 1853-55 %జ.జు% ప్రాంతంలో వైష్ణవ భక్తుడు హను మాన్ ఘడీ బైరాగి-బాబ్రీ మసీదు ఉన్న స్థలమే శ్రీరాముడి జన్మస్థల మని ప్రచారం ప్రారంభించాడు. 1979 %జ.జు%లో అఖిల భారతీయ రామాయణ మహాసభ వారు వారం రోజులపాటు ఆయోధ్యలో రామా యణ పారాయణం జరిపించారు. ఆ తరువాత రాముడి %-% సీత విగ్ర హాలు బాబ్రీ మసీదులో పెట్టి వివాదాన్ని పెంచారు. ఆ తర్వాతే పిటి షన్లు %-% కోర్టు కేసులు ఉధృతమయ్యాయి. నిప్పు లేనిదే పొగరాదు అని అంటారుగానీ, బ్రాహ్మణవాదం తల్చుకుంటే నిప్పు లేకుండానే పొగ పు ట్టించి దేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగలదు. ఇదిగో ప్రత్యక్షంగా చూశాం!

ఇంగిత జ్ఞానంతో ఆలోచిస్తే వాల్మికి సృష్టించిన కల్పిత పాత్ర రా ముడు చారిత్రక పురుషుడే కాదు. అతను ఈ దేశంలో పుట్టడమేమిటీ? పుడితే గిడితే వాల్మికి మెదడ్లో పుడతాడు కదా? అబద్దాల పునాది మీద నడుస్తున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అబద్ధాల పైనే అయోధ్య రామా లయం నిర్మిస్తోంది. ఈ బాయిన్(%దీ%)22జనవరి (%జీ%) ప్రాణప్రతిష్ట(%ూ%) ప్రభుత్వం ఒక చీకటిలోంచి మరో చీకటిలోకి ప్రవేశించినట్టు 6/12/ 1992 నుండి 22/1/2024లోకి ప్రవేశించింది! ఎవరి విశ్వాసాలు వారివి. నేను కేవలం నాకు దొరికిన చారిత్రక ఆధారాలు ప్రజల ముందు పెట్టాను. నమ్మడం నమ్మక పోవడం - వారి ఇష్టం!

# ప్రొఫెషనల్ కోర్సు విద్యార్థులకు డీట్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలోని నిరుద్యోగులు, ప్రస్తుతం చదువుతున్న ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ప్రొఫెషనల్ విద్యార్థులకు డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన డిట్ పై జిల్లా స్థాయి కమిటీ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్‌సైట్‌లో ప్రస్తుతం చదువుతున్న ఐటీఐ పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్థులకు కావలసిన ఇంటర్న్‌షిప్, డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు కావలసిన అప్పరేంటిషిప్ ల సమాచారంతో పాటు యువతకు ప్రైవేటు రంగంలో నిరంతర ఉద్యో గ కల్పనకు తోడ్పడుతుందని అన్నారు. నిరుద్యోగులకు, కంపెనీలకు మధ్య వారధిలా ఉండేలా డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్‌సైట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. కంపెనీల్లోని ఉద్యోగ అవకాశాలు, అప్రెంటీస్‌షిప్, ఇంటర్న్‌షిప్‌ల వివరాలు దీనిలో అందుబాటులో ఉంటాయని, మనుఫ్యాక్చరింగ్, ఐటి, ఫార్మా, అగ్రికల్చర్, మొదలగు రంగాలకు సంబంధించిన ప్రైవేట్ సంస్థల యజమానులు (ఉద్యోగదారులు) నమోదు చేసుకుని నిరుద్యోగులు, డిగ్రీ చివరి ఏడాది చదువుతున్న వారు ఈ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకుంటే, కంపెనీలే నేరుగా ఎంపిక చేస్తాయని, ఇందులో నమోదైన అభ్యర్థులకు కంపెనీలు తమ అవసరాలకు తగ్గట్టుగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. అభ్యర్థులకు కంపెనీలే నేరుగా మెసేజ్‌లు, ఈ-మెయిల్స్ పంపడంతోపాటు కాల్‌చేసి పిలుస్తాయి. ఇందులో తమ ప్రమేయం ఏమీ ఉండదని కంపెనీలే డైరెక్ట్‌గా అభ్యర్థులతో మాట్లాడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ డిట్ సెబ్సైట్ ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని నమోదు చేసుకుని నైపుణ్యత ఆధారంగా ఉద్యోగ సమాచారాన్ని పొందేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి సాల్మాన్ రాజు, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా ఉపాధి కల్పనాధికారి మల్లయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, యంగ్ వన్ ఇండియా ప్రతినిధి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియన్ క్రికెట్ 2025 అవార్డ్స్

### అలన్ బోర్డర్ మెడల్‌ను గెలుచుకున్న ట్రావిస్ హెడ్



ఆస్ట్రేలియన్ క్రికెట్ అవార్డ్స్ 2025 ప్రకటించారు. ఈసారి ట్రావిస్ హెడ్ (30) ప్రతిష్టాత్మకమైన అలన్ బోర్డర్ మెడల్‌ను గెలుచుకున్నాడు. అలానే మెన్స్ వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కూడా అందుకున్నాడు. హెడ్ గత సంవత్సరంలో ఆస్ట్రేలియా తరఫున అద్భుతంగా రాణించాడు. టెస్టులు, వన్డేలు, టీ20%×%లలో కలిపి 1,427 పరుగులు చేశాడు. టెస్టులు, టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. వన్డేల్లో రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. బ్యాటింగ్‌లో దూకుడు, కీలక సమయాల్లో పరుగులు చేయగల సత్తాతో హెడ్ ప్రత్యేక గుర్తింపు పొందాడు. అతడి కెరీర్‌ను 2021 యాషెస్ సిరీస్‌లో బ్రిస్బేన్‌లో చేసిన సెంచరీ మలుపు తిప్పింది. అప్పటి నుంచి హెడ్ అటాకింగ్‌ని అలవాటుగా మార్చుకున్నాడు. 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆసీస్ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అలన్ బోర్డర్ మెడల్‌ను ప్రతి సంవత్సరం ఆస్ట్రేలియా అత్యుత్తమ మేల్ క్రికెటర్‌కి ప్రదానం చేస్తారు. ఆటగాళ్లు, మీడియా, అంపైర్‌ల నుంచి స్వీకరించిన ఓట్ల ఆధారంగా విజేతను ఎంపిక చేస్తారు. హెడ్ 208 ఓట్లతో గెలిచాడు. తర్వాతి స్థానాల్లో జోష్ హేజిల్‌వుడ్ (158 ఓట్లు), పాట్ కమిన్స్ (147 ఓట్లు) ఉన్నారు. శ్రీలంక టెస్ట్ పర్యటనలో ఉన్న హెడ్ ప్రత్యక్షంగా అవార్డును అందుకోలేకపోయాడు. వర్చువల్‌గా అవార్డును స్వీకరించాడు. తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపాడు. మరోవైపు బెలిండా క్లార్క్ అవార్డు (ఉత్తమ మహిళా క్రికెటర్)ను అన్నాబెల్ సదర్లాండ్ గెలుచుకుంది. మెన్స్ %20×% ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఆడమ్ జంపా నిలిచాడు. మహిళల %20×% ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును జార్జియా వేర్‌హామ్ అందుకుంది. డొమెస్టిక్ దేశీయ ప్లేయర్స్ ఆఫ్ ది ఇయర్‌గా బ్యూ వెబ్‌స్టర్ (మెన్స్), జార్జియా వోల్ (ఉమెన్స్) నిలిచారు. బ్రాడ్‌మాన్ యంగ్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు సామ్ కొన్‌స్టాస్‌ను వరించింది.

## మ్యాచ్ రిఫరీ నిర్ణయాన్ని తప్పుబడుతున్న కామెంటేటర్లు

ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా పుణె వేదికగా జరిగిన నాలుగో టీ20లో టీమిండియా విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగడం వివాదాస్పదమైంది. శివమ్ దూబే స్థానంలో ఇన్నింగ్స్ మధ్యలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అరంగేట్రం చేసిన హర్షిత్ రాణా.. మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చాడు. భారత బ్యాటింగ్ సందర్భంగా ఆఖరి ఓవర్‌లో జేమీ ఓవర్టన్ వేసిన బౌన్సర్ శివమ్ దూబే హెల్మెట్‌కు బలంగా తాకింది. రూల్స్ ప్రకారం ఫిజియోలు వచ్చి అతన్ని పరీక్షించారు. బాగానే ఉందని చెప్పిన శివమ్ దూబే బ్యాటింగ్ కూడా కొనసాగించాడు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ అతను ఫీల్డింగ్ చేయలేదు. రెండు ఓవర్ల తర్వాత అతని స్థానంలో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగాడు. 3 కీలక వికెట్లు తీయడంతో పాటు ఓ క్యాచ్ కూడా అందుకున్నాడు. అయితే హర్షిత్ రాణాను కంకషన్ రూల్స్‌కు విరుద్ధంగా ఆడించారని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌తో పాటు మాజీ క్రికెటర్లు ఆరోపిస్తున్నారు. శివమ్ దూబేకు హర్షిత్ రాణా సరిపోలే ఆటగాడు కాదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అయితే ఈ వ్యవహారంపై సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్ టీమిండియాకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాడని ఆరోపిస్తున్నారు. పేస్ ఆల్‌రౌండర్ అయిన శివమ్ దూబే స్థానంలో స్పెషలిస్ట్ పేసర్ హర్షిత్ రాణాను ఎలా అనుమతిస్తారని ప్రశ్నిస్తున్నారు. హర్షిత్ రాణాకు బ్యాటింగ్ చేసే సామర్థ్యం ఉన్నా అతను ఆల్‌రౌండర్ కాదని కామెంట్ చేస్తున్నారు. ఇదే అన్యాయం టీమిండియాకు జరిగితే దేశం మొత్తం గగ్గోలు పెట్టేదని అభిప్రాయపడుతున్నారు. టీమిండియానే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లి.. ఓ మ్యాచ్‌లో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా ఆల్‌రౌండర్‌కు బదులు స్పెషలిస్ట్ పేసర్ బరిలోకి దిగి విజయం సాధిస్తే.. తొండాట, అన్యాయమని ప్రత్యర్థి జట్టుపై దుమ్మెత్తిపోసేవారని కామెంట్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచినా.. ఇది అన్యాయమని మండిపడుతున్నారు. అయితే శివమ్ దూబేకు తలనొప్పి లక్షణాలు రావడంతోనే కంకషన్ సబ్‌స్టిట్యూట్‌ను బరిలోకి దించామని, మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయమని తమ తప్పేం లేదని మోర్నీ మోర్కెల్ వివరణ ఇచ్చాడు. హర్షా భోగ్లే వంటి ప్రముఖ కామెంటేటర్లు మాత్రం మ్యాచ్ రిఫరీ నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు.

## ఘనంగా రఘువంశీ జన్మదిన వేడుకలు

**సామాన్యులకు ఉన్నత స్థాయిలో సేవలందిస్తున్న రఘువంశీ**
**రఘువంశీ జన్మదినంలో పాల్గొన్న అశేష యువత**
**రఘువంశీపై అభిమానంతో ప్రత్యేకంగా జన్మదిన వేడుకలు జరిపిన ఐనవోలు నాయకులు**
**పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజల అభ్యున్నతి కొరకు కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చిన రఘువంశీ**




**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు మండల కేంద్రంలో బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రఘువంశీ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐనవోలు యువత మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రఘువంశీకి ప్రత్యేకత ఉందని తెలిపారు. రానున్న కాలంలో మరింత ఉన్నత స్థాయిలో రఘువంశీ సేవా చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.రఘువంశీ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు తీసుకొచ్చిన కేక్‌లను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఛాంపియన్స్ ట్రోఫీలో బుమ్రా ఆడేనా?

### మెడికల్ స్కాన్ కోసం బెంగళూరుకు బుమ్రా

భారత ప్రముఖ పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా త్వరలో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనడంపై ఇంకా స్పష్టత రాలేదు. ఆస్ట్రేలియాలో జరిగిన 5వ టెస్టులో గాయపడిన బుమ్రా అప్పటి నుండి జాతీయ జట్టు తరఫున ఏ మ్యాచ్ ఆడలేదు. ఇంగ్లండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో కూడా అతను అందుబాటులో లేడు. బీసీసీఐ వైద్య బృందం అతన్ని ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధంగా ఉంచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రాహుల్ లాంటి భారత సీనియర్ ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో పాల్గొని తమ ఆటను మెరుగుపర్చుకున్నారు. మహ్మద్ షమీ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. అయితే బుమ్రా విషయంపై ఇంకా స్పష్టత లేదు. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, బుమ్రా తన వెన్నునొప్పికి సంబంధించి తాజా స్కాన్ కోసం బెంగళూరుకు వెళ్లాడు. ఈ స్కాన్ రిపోర్ట్ ఆధారంగా వైద్య బృందం, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి నివేదికను అందించనుంది. ఆ నివేదిక ఆధారంగా బుమ్రా తిరిగి పోటీ క్రికెట్ ఆడగలడా అనే విషయంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇంగ్లండ్‌తో జరిగే తొలి రెండు వన్డేలకు బుమ్రా అందుబాటులో ఉండడంలేదని అజిత్ అగార్కర్ వెల్లడించాడు. బుమ్రా ఫిబ్రవరి ప్రారంభంలో వైద్య బృందం నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్సు పొందిన తర్వాత, వన్డే సిరీస్ చివరి మ్యాచ్‌కు తిరిగి రావచ్చని సూచించారు. "బుమ్రా ప్రస్తుతం ఐదు వారాల విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతని మెరుగుదలపై ఆధారపడి, ఫిబ్రవరిలో మరింత సమాచారం తెలుస్తుంది. బీసీసీఐ ఫిజియో నుండి అప్‌డేట్ రాగానే, అతని మళ్లీ క్రికెట్‌కు తిరిగి వచ్చే అవకాశంపై స్పష్టత వస్తుంది," అని అగార్కర్ వివరించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బుమ్రా పూర్తిగా కోలుకోవాలని భారత జట్టు కోరుకుంటోంది. అతని గాయం పూర్తిగా నయం అయితేనే, అతను పెద్ద టోర్నమెంట్‌లో ఆడే అవకాశముంటుంది. బుమ్రా ఆరోగ్యంపై మరింత స్పష్టత వచ్చే వరకు అతని ఛాంపియన్స్ ట్రోఫీ పాల్గొనడం అనిశ్చితంగానే ఉంది. భారత జట్టు మేనేజ్‌మెంట్, బీసీసీఐ వైద్య బృందం బుమ్రా ఫిట్‌నెస్‌పై నిరంతరం నజరుపెడుతోంది. గతంలో గాయాల కారణంగా కొన్ని ప్రధాన టోర్నమెంట్లకు దూరమైన అనుభవం ఉన్న బుమ్రా, ఈసారి పూర్తిగా కోలుకుని ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సిద్ధంగా ఉండాలని జట్టు కోరుకుంటోంది.

## టెస్ట్ క్రికెట్ మరింత ఉత్కంఠభరితంగా మార్చే అవకాశం

### నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌ల నిర్వహణకు సన్నద్ధం

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 ??చివరి దశలో ఉంది. జూన్ 11న ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా జట్ల మధ్య టైటిల్ పోరు జరగనుంది. అయితే, దీనికి ముందు, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ కొత్త సీజన్ కోసం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయడం ప్రారంభించింది. వన్డే, టీ20 లాంటి ఉత్కంఠ ఇప్పుడు టెస్టు క్రికెట్‌లోనూ కనిపిస్తోంది. ఒక నివేదిక ప్రకారం, టెస్ట్ క్రికెట్‌లో కీలక మార్పును చూడొచ్చు. దీని కారణంగా తదుపరి సీజన్ ఉత్కంఠ గరిష్టంగా ఉంటుంది. పూర్తి 5 రోజుల పాటు టెస్ట్ మ్యాచ్ జరగదని తెలుస్తోంది. ది టెలిగ్రాఫ్ నివేదిక ప్రకారం, జులైలో కొనసాగుతున్న సైకిల్ ముగిసిన తర్వాత, భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు ముందు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో కీలక మార్పులు చేయబోతున్నారు. నివేదిక ప్రకారం, ఇంగ్లాండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ రిచర్డ్ థాంప్సన్ ఈ చొరవను తీసుకున్నారని తెలుస్తోంది. ఛాంపియన్‌షిప్ భవిష్యత్తుపై చర్చించేందుకు థాంప్సన్ ఇటీవల ఐసీసీ అధ్యక్షుడు జై షాను కలిశారు. తదుపరి సీజన్ జూన్ 20న హెడ్డింగ్లీలో జరిగే ఇంగ్లండ్-భారత్ టెస్ట్‌తో ప్రారంభమవుతుంది. దానికంటే ముందే పలు కీలక నిర్ణయాలు ఖరారు చేయవచ్చు అని తెలుస్తోంది. థాంప్సన్ ఏం చెప్పాడంటే? థాంప్సన్ మాట్లాడుతూ, 'ప్రస్తుత రూల్స్ సరిగ్గా పనిచేయడం లేదని పూర్తిగా అర్థమైంది. మేం మెరుగైన పోటీని కనుగొనాలని చూస్తున్నాం. కానీ, ఈ దశలో ఎటువంటి సిఫార్సులు వెలువడలేదు. దీనిపై ఐదు నెలల సమయం ఉంది. వెనక్కి తగ్గడమా, లేదా ఏదైనా కీలక మార్పులు చోటు చేసుకుంటాయో లేదో చూడాలి. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మరింత సమర్థవంతంగా, మరింత పోటీగా ఉండాలి. అత్యుత్తమ జట్లను ఫైనల్స్‌కు చేరుకోవడానికి ఇది ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది. టెస్ట్ క్రికెట్ ఆడాలనుకునే ఇతర దేశాలను టెస్ట్ క్రికెట్ ఆడేలా ప్రోత్సహించేలా ఇది మారబోతోంది. మేం టెస్ట్ క్రికెట్ సమగ్రతను రక్షిస్తాం, మెరుగుపరుస్తాం. ఎందుకంటే, ఈ ఫార్మాట్ క్రికెట్ ఆట డీఎన్ఏ కి చాలా ముఖ్యమైనది' అంటూ చెప్పుకొచ్చాడు. ఐదు రోజుల పాటు టెస్ట్ క్రికెట్ జరగదా? హిందూస్థాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, నాలుగు రోజుల టెస్ట్ సాధ్యాసాధ్యాలను కూడా చర్చలో చర్చించే అవకాశం ఉంది. అలాగే, మూడు టెస్టుల సిరీస్‌ను అనుమతించవచ్చు అని తెలుస్తోంది. అయితే, నివేదిక ప్రకారం, యాషెస్ వంటి మార్క్యూ సిరీస్, ఇతర టైర్-వన్ పోటీలు ఐదు రోజుల మ్యాచ్‌లు జరుగుతాయని అంటున్నారు. ఈ ప్రణాళిక అమలు చేస్తే, భారతదేశం టైర్-వన్ జట్లలో చేరే అవకాశం ఉంటుంది. అంటే భారత జట్టు నాలుగు రోజుల టెస్టు ఆడే అవకాశం లేదు.

## వరంగల్ మున్సిపల్ కమిషనర్ మేడం నాసిరకం పనుల వైపు కాస్త చూడండి



**వరంగల్, జై భీమ్ న్యూస్:**

పట్టించుకోని అధికారులు నాసిరకం పనులతో కాంట్రాక్టర్ పనులు చేస్తున్నారు అని పలుమార్లు అధికారులకు ఫోన్లు చేసి చెప్పినా పట్టింపే లేదు గ్రేటర్ వరంగల్ లోని 13వ డివిజన్ లో గత 20 రోజుల నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వర్క్ జరుగుతున్నది ఈ వర్క్ విషయమై నాణ్యత లేదు అని కాంట్రాక్టర్ ను మరియు అధికారులను ప్రజలు అడుగగా సరైన సమాధానం చెప్పకుండా దాటి వేస్తున్నారు ఇట్టిపని విషయమై నాణ్యత కావాలి అని కార్పొరేటర్ ని కోరిన స్పందించలేదు ఏ ఈ కి ఫోన్ చేస్తే స్పందనే లేదు. సరే పోనీయి వచ్చిన పని వారితోటి అయినా సరిగ్గాపని చేపిద్దామంటే వారు చేయరు నీకు దిక్కున్నా కాడ చెప్పుకో పో అంటున్నారు మంత్రి కొండ సురేఖ సొంత నియోజకవర్గంలో ఇలా జరగడం బాధాకరం మీరైనా కాస్త పై అధికారులకు చెప్పి నాణ్యమైన పనిని చేయించండి దయచేసి మా గల్లీలో ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్క్ విషయమై మేము నాణ్యత కోరుచున్నాము మాకు న్యాయం చేయండి అని వాడ ప్రజలు మంత్రి గని మరియు కమిషనర్ ని కోరుతున్నారు మేయర్ కమిషనర్ మరియు కొండా సురేఖ స్పందించి ఇప్పటికైనా స్పందించండి ఈ సమస్యను మీ ఆధీనంలోకి తీసుకొని నాణ్యమైన అండర్ డ్రైనేజీ పనులు చేపియాలని 13వ డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు.

## సంజూ శాంసన్‌కు తీవ్ర గాయం

### నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ సంజూ శాంసన్‌కు తీవ్ర గాయమైనట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన ఐదో టీ20లో సంజూ శాంసన్ ఇండెక్స్ ఫింగర్ విరిగినట్లు సమాచారం. జోఫ్రా ఆర్చర్ వేసిన బౌన్సర్ సంజూ గ్లోవ్స్‌కు బలంగా తాకడంతో చూపుడు వేలు విరిగినట్లు తెలుస్తోంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉందని, నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఈ గాయం కారణంగా అప్‌కమింగ్ రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌కు సంజూ శాంసన్ దూరం కానున్నాడు. ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం సంజూ శాంసన్.. తన స్వస్థలం తిరవనంతపురం వెళ్లాడు. త్వరలోనే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో చేరి రిహాబిలిటేషన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఎన్‌సీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత సంజూ మళ్లీ ఆటను మొదలు పెట్టనున్నాడు. 'సంజూ శాంసన్ కుడి చేతి చూపుడు వేలు విరిగింది. ఈ గాయం నుంచి కోలుకోవడానికి అతనికి ఐదు నుంచి 6 వారాల సమయం పట్టనుంది. కాబట్టి అతను రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడే అవకాశాలు లేవు. జమ్మూ కశ్మీర్, కేరళ మధ్య ఫిబ్రవరి 8-12 మధ్య పుణె వేదికగా జరగనుంది. ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే ఛాన్స్ ఉంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు మ్యాచ్‌ల్లోనూ పుల్ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. ఆఖరి టీ20లో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో జోఫ్రా ఆర్చర్ వేసిన మూడో బంతినే సంజూ శాంసన్ గ్లోవ్స్‌కి బలంగా తాకింది. అయితే సంజూ శాంసన్ గాయంపై ఇప్పటి వరకు బీసీసీఐ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సంజూ శాంసన్ సైతం స్పందించలేదు. రాజస్థాన్ రాయల్స్ సారథిగా వ్యవహరిస్తున్న సంజూ శాంసన్ దూరమవ్వడం ఆ జట్టుకు తీరని లోటే. మార్చి 21 నుంచి ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అయితే ఆ సమయంలోపు అతను కోలుకుంటాడని సంజూ ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.



జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem

# రూ. 300 కోట్ల క్లబ్‌లో చేరిన "సంక్రాంతికి వస్తున్నాం"



విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అంతేగాకుండా తెలుగులో ఈ రికార్డు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నమోదు చేసింది. మరోవైపు టాలీవుడ్ నుంచి సీనియర్ నటులలో రూ.300 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయిన నటుడిగా వెంకీ మామ రికార్డు సృష్టించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అంతర్జాతీయ స్థాయిలో టాప్ కంపెనీ సీఈఓ సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్)భారత్ పర్యటనకు వస్తారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం ఆయనను ముఖ్యమంత్రి (నరేశ్) తెలంగాణకు ఆహ్వానిస్తారు. పార్టీ ప్రెసిడెంట్ (వీటీవీ గణేశ్) స్పెషల్ పార్టీ అని సత్య ఆకెళ్లను తన ఫాంహౌస్‌ను తీసుకెళ్లడంతో కొందరు దుండగులు సత్య ఆకెళ్లను కిడ్నాప్ చేసి.. జైల్లో ఉన్న తమ అన్న పప్పా పాండేను విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. ఇక సత్య కిడ్నాప్ అంశం బయటకు వస్తే రాష్ట్ర పరువు పోతుందని భావించిన సీఎం మాజీ పోలీసాఫీసర్ ఐడీ రాజు (వెంకటేశ్)ని తేవాలనుకుంటాడు. అయితే నిజాయితీ గల ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన వైడీ రాజు రాజమండ్రిలో తన భార్య (ఐశ్వర్యరాజేశ్) పిల్లలతో హాయిగా గడుపుతుంటాడు. దీంతో రాజును తీసుకొచ్చేందుకు సత్యకు సెక్యూరిటీ ఇచ్చిన అతని మాజీ ప్రేయసి (మీనాక్షి చౌదరి) వెళ్తుంది. ఇంతకీ రెస్క్యూ ఆపరేషన్ చేసేందుకు వైడీ రాజు ఒప్పుకున్నాడా..? మీనాక్షి, రాజు విడిపోయేందుకు కారణాలేంటి.. ప్రేయసి వచ్చాక రాజు భార్య ఎలా మారింది.. సత్య ఆకెళ్లను కిడ్నాప్ నుంచి రాజు కాపాడాడా..? అన్నదే కథ.



# నేను సినిమాల్లోకి రావటానికి కారణం ఆమె : నిధి అగర్వాల్

అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు. మైఖేల్ మున్నా సినిమా ఆడిషన్‌కి వెళ్తే దాదాపు 300 మందిలో అదృష్టం బాగుండి నేను సెలక్ట్ అయ్యాను. ఆ సినిమా చూసి నాకు నాగ చైతన్య 'సవ్యసాచి'లో చాన్స్ వచ్చింది అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.



# ఇప్పుడు పోస్టర్‌తో బయట, త్వరలో పోస్టర్‌లో లోపట..

## ఆసక్తికరంగా మోనాలిసా పోస్టు

మహా కుంభ మేళాలో వైరల్ అయిన పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి మోనాలిసా భోస్లే బాలీవుడ్ ఛాన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. హిందీ సినిమా 'ది డైరీ ఆఫ్ మణిపూర్'తో తెరంగేట్రం చేసేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో నటించేందుకు మోనాలిసా నుంచి రచయిత, దర్శకుడు సనోజ్ మిశ్రా సంతకం కూడా తీసుకున్నారు. చిత్రీకరణ సైతం ఈ నెలలోనే ప్రారంభం కాబోతోంది. ఈ క్రమంలో తన సినీ ప్రయాణంపై మోనాలిసా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. థియేటర్ బయట అల్లు అర్జున్ పుష్ప-2 పోస్టర్ పక్కన నిలబడిన ఫొటోను మోనాలిసా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఇప్పుడు పోస్టర్ బయట నిలబడ్డానని, త్వరలోనే పోస్టర్‌లో కనిపిస్తానంటూ తెలిపింది. 'ఈ రోజు పోస్టర్ బయట. రేపు పోస్టర్ లోపల. కాలచక్రం అంటే ఇదే. త్వరలోనే ముంబైలో కలుద్దాం. అల్లు అర్జున్ పుష్ప-2' అంటూ' ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఆమెకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.

# గోవాలో ఆత్మహత్య చేసుకున్న కబాలి నిర్మాత కేపీ చౌదరి

ప్రముఖ నిర్మాత కేపీ చౌదరి (కృష్ణప్రసాద్) ఆత్మహత్య చేసుకున్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కేపీ చౌదరి గోవాలో బలవన్మరణానికి పాల్పడ్డారు. సోమవారం ఉదయం పోలీసులు వెళ్లి చూసేసరికి ఆయన నిర్జీవంగా కనిపించారు. దీంతో పోలీసులు ఆత్మహత్య కేసు నమోదు చేసుకున్నారు. కేపీ చౌదరి పూర్తి పేరు కృష్ణప్రసాద్ చౌదరి. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించాడు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కబాలి సినిమా తెలుగు వర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. పలు తెలుగు, తమిళ సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. సర్దార్ గబ్బర్ సింగ్, అర్జున్ సురవరం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి పలు సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. అయితే నిర్మాతగా మారిన తర్వాత కేపీ చౌదరికి కలిసి రాకపోవడంతో గోవాలో ఓమ్ పబ్‌ను స్టార్ట్ చేశాడు. అక్కడ కూడా లాస్ రావడంతో తనకు ఉన్న పరిచయాలతో సెలబ్రెటీలకు డ్రగ్స్ విక్రయాలు చేయడం మొదలుపెట్టారని అప్పట్లో వార్తలు వచ్చాయి. హైదరాబాద్‌లోని వరలక్ష్మీ టిఫిన్స్ డ్రగ్స్ కేసులోనూ కేపీ చౌదరి నిందితుడిగా ఉన్నారు.

